మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 162 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon, Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad





## ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన భారత హాకీ జట్టు

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): పారిస్ ఒలింపిక్స్‌లో కంచు మోగింది..భారత్ ఖాతాలో మరో కాంస్య పతకం వచ్చి చేరింది. టోక్యోలో కంచు పతకం నెగ్గిన భారత హాకీ జట్టు ప్రస్తుతం పారిస్ ఒలింపిక్స్‌లో బ్రాంజ్ మెడల్‌ను సాధించింది. స్పెయిన్‌తో జరిగిన పోరులో 2–1తేడాతో గెలిచింది. ఈ విజయంతో భారత్ ఖాతాలో నాలుగు కాంస్య పతకాలు వచ్చి చేరాయి. దీంతో భారత క్రీడాభిమానులు సంతోషం వ్యక్తం చేస్తు హాకీ జట్టుపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ విజయంతో భారత్‌కు వరుసగా రెండో ఒలింపిక్స్ పతకం రావడం విశేషం. టోక్యో ఒలింపిక్స్‌లోనూ భారత్‌కు కాంస్య పతకం మిగతా 2లో..

# హైదరాబాద్‌కు మరో దిగ్గజం

- రాష్ట్రంలో ప్రపంచ ప్రఖ్యాత సంస్థ చార్లెస్‌స్వాబ్ పెట్టుబడులు
- కాగ్నిజెంట్ తదితర సంస్థలతోనూ సీఎం బృందం చర్చలు
- బిజీబిజీగా గడుపుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా ఒప్పందాలు
- డల్లాస్ చేరుకున్న సీఎం రేవంత్ బృందం
- మహాత్ముడి విగ్రహానికి ఘనంగా నివాళులు
- ఒప్పందాలన్నీ ఖచ్చితంగా తెలంగాణ అభివృద్ధి కోసమే
- నిరాధార వార్తలపై ఐటి సెక్రటరీ జయేశ్ రంజన్ వివరణ



హైదరాబాద్, (ప్రజా మంటలు): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణకు పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా అమెరికాలో వివిధ బహుళజాతి సంస్థలతో సంప్రదింపులు జరుపుతున్నారు. పరిశ్రమల స్థాపన ద్వారా ఇక్కడి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో ఈ నెల 3న అమెరికా వెళ్లిన సీఎం ఇప్పటి వరకు ఐదు రోజుల వ్యవధిలో 10 సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారు. ఈ క్రమంలో టెక్సాస్ చేరుకున్న సిఎం బృందం డల్లాస్‌లో మహాత్ముడి విగ్రహం వద్ద నివాళి అర్పించింది. పూలమాలు వేసిన సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీదర్ బాబు, కోమటిరెడ్డిలు శ్రద్ధాంజలి ఘటించారు. ఇక ఒప్పందాల్లో భాగంగా కాగ్నిజెంట్ సంస్థ త్వరలో హైదరాబాద్ లో అతిపెద్ద క్యాంపస్ ను ఏర్పాటు చేసేందుకు అంగీకారం తెలిపింది. ఈ సంస్థ క్యాంపస్ ఏర్పాటు అయితే 15 వేల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. వాల్ష్ కార్రా హోల్డింగ్స్ సంస్థ వీ?హబ్ లో ఐదు మిలియన్ డాలర్లను పెట్టుబడి పెట్టేందుకు అంగీకారం తెలిపింది. తెలంగాణ స్టార్టప్?లలో 100 మిలియన్ల పెట్టుబడి పెట్టనున్నట్లు పేర్కొంది. అదే విధంగా ఆర్సీసియం సంస్థతోనూ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ సంస్థ ద్వారా దాదాపు 500 హై? ఎండ్ టెక్ ఉద్యోగాలు లభిస్తాయి.స్వచ్ఛ్ బయో సంస్థ వెయ్యి కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్టు ప్రకటించింది. ఈ సంస్థ ద్వారా ప్రత్యక్షంగా ఐదు వందల మందికి కొలువులు రానున్నాయి. మరో సంస్థ ట్రైజిన్ టెక్నాలజీస్ హైదరాబాద్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్నోవేషన్ డెవెలప్మెంట్, డెలివరీ సెంటర్ ఏర్పాటు చేసేందుకు అంగీకారం తెలిపింది. ఈ సంస్థ ఏర్పాటు ద్వారా దాదాపు 1000 మందికి ఉద్యోగావకాశాలు వస్తాయి. హెచ్‌సీఏ హెల్త్ కేర్ నాలుగు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో క్యాంపస్ విస్తరించేందుకు అంగీకారం తెలిపింది. గ్లాస్ ట్యూబింగ్ ఫెసిలిటీ కేంద్రంలో వచ్చే ఏడాది వాణిజ్య ఉత్పత్తి ప్రారంభించనున్నట్టు కార్నింగ్ సంస్థ వెల్లడించింది. వీవీంట్ పార్మా 400 కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టనున్నట్టు తెలిపింది. ఈ సంస్థ ద్వారా వెయ్యి మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. చా÷–ల్గ÷స్ స్వాబ్ హైదరాబాద్ లో భారతదేశంలోనే మొదటి టెక్నాలజీ డెవెలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్టు ఇవాళ ప్రకటించింది. ఈ సంస్థ ఇండియాలో ఎంచుకున్న మొట్టమొదటి నగరం హైదరాబాద్ కావడం విశేషం. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం అయ్యేందుకు వరల్డ్ బ్యాంకు సంసిద్ధంతను ప్రకటించింది.

**ఒప్పందాలన్నీ ఖచ్చితంగా తెలంగాణ అభివృద్ధి కోసమే :జయేశ్ రంజన్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో భాగంగా తెలంగాణకు వచ్చిన పెట్టుబడులన్నీ బోగస్ అంటూ ప్రచారం జరగడాన్ని ఐటి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ తీవ్రంగా ఖండించారు. మొన్న, నిన్న చేసిన కొన్ని పెట్టుబడుల ప్రకటనలు బోగస్ అని వార్తలు వెల్లువెత్తిన నేపథ్యంలో జయేశ్ రంజన్ వీడియో ద్వారా వివరణ ఇచ్చారు. తెలంగాణకు పెట్టుబడులన్నీ వాస్తవమే మిగతా 2లో..

### కొత్త రేషన్, హెల్త్ కార్డుల జారీకి

## కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు

**చైర్మన్‌గా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి**

**సభ్యులుగా మంత్రులు దామోదర రాజనర్సింహా, పొంగులేటి**



హైదరాబాద్, (ప్రజా మంటలు): కొత్త రేషన్ కార్డులు, హెల్త్ కార్డుల జారీ కోసం మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటైంది. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చైర్మన్‌గా, దామోదర రాజ నరసింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సభ్యులుగా ఈ కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశారు. ఇటీవల కేబినెట్ నిర్ణయం మేరకు సీఎస్ శాంతికుమారి గురువారం ఉత్తర్వులు జారీచేశారు. కొత్త రేషన్‌కార్డులు, హెల్త్ కార్డుల జారీకి అర్హతలు, విధివిధానాలను మంత్రివర్గ ఉపసంఘం సిఫారసు చేయ నుంది. రేషన్‌కార్డులు, ఆరోగ్య శ్రీకార్డులు వేర్వేరుగా ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. రేషన్ కార్డుల కోసం వార్షికాదాయం, భూ పరిమితి తదితర అంశాలపై సబ్ కమిటీ అధ్యయనం చేయనుంది.

### పొలీట్రిక్స్

వస్తుసేవల పై 'పన్ను'
పైకెళ్లి 'ఆదాయపు' పన్ను,
ఎటుతిరిగి జేబుకు కన్నం
ఉద్యోగుల 'నోట్లో' మన్ను !

శ్లాబుల 'జిమ్మిక్కు' తో
కేంద్ర బడ్జెట్ ఆగమనం,
'జీతం'లో సగభాగం
'పన్నుల'కే సమర్పణం !

- న్యాలకంటి నారాయణ
9346200066

## మేడిగడ్డ,సుంకిశాల పాపం బీఆర్‌ఎస్‌దే

- లోపభూయిష్టంగా ప్రాజెక్టుల నిర్మాణం
- విద్యుత్ ఉన్నతాధికారులతో భట్టి సమీక్ష
- నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశం



హైదరాబాద్, (ప్రజా మంటలు): మేడిగడ్డ ప్రాజెక్టుతోపాటు సుంకిశాల పాపం కూడా గత భారాస పాలకులదే నని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ఆరోపించారు. ఆ నెపం వేరొకరి మీద వేయడం దారుణమని విమర్శించారు. నాసికరమైన కట్టడం, డిజైన్ లోపం కారణంగానే 2021లో భారాస హయాంలో చేపట్టిన సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిందన్నారు. భారాస కాలం నాటి ప్రాజెక్టు డిజైన్లు లోపభూయిష్టంగా ఉన్నాయని ఆరోపించారు. కూలిపోయే గోడలు కట్టి.. మరొకరిపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వర్షాల దృష్ట్యా చేపట్టాల్సిన చర్యలపై హైదరాబాద్‌లోని టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులతో భట్టి సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుంకిశాలపై వార్తల్లో తప్పుడు ప్రచారం జరుగుతోందని చెప్పారు. మేడిగడ్డ గోదావరి నదిపై మాత్రమే కాదని, కృష్ణానదిని కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం వదిలిపెట్టలేదని చెప్పారు. సుంకిశాలను బీఆర్ఎస్ నిర్మించిందని చెప్పారు. డిజైన్ లోపం వల్ల సుంకిశాల కూలిందని...దీన్ని కాంగ్రెస్ ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు.




## యధాతథంగా ద్రవ్య పరపతి విధానం

- రెపోరేటులో మార్పు లేదన్న ఆర్‌బీఐ
- యూపీఐ చెల్లింపుల్లో రూ.5 లక్షల వరకు అనుమతి
- వివరాలు వెల్లడించిన గవర్నర్ శక్తికాంత్ దాస్

ముంబై (ప్రజా మంటలు): విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్పులు చేర్పులు చేయకుండా కీలక వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించింది. పరపతి విధాన కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశ నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం ప్రకటించారు. రెపోరేటును 6.5 శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. 2023 ఫిబ్రవరి నుంచి కూడా రెపో రేటును ఆర్‌బీఐ యథాతథంగా కొనసాగిస్తూ వస్తోంది. ఆర్‌బీఐ బెంచ్‌మార్క్ వడ్డీ రేటును యథాతథంగా కొనసాగించడం ఇది 9వ సారి కావడం గమనార్హం. ద్రవ్యోల్బణం, వృద్ధి అనేవి రెండూ కూడా సమానంగా అభివృద్ధి చెందుతున్నాయి. అయినప్పటికీ ఆహార ధరల విషయమంలో అప్రమత్తత అవసరమని శక్తికాంత దాస్ పేర్కొన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలో మూడోసారి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎంపీసీ తొలిసారిగా సమావేశమైంది. మొత్తంగా చూస్తే ఇది 50వ సమావేశం. ఈ సమావేశంలో మానిటరీ పాలసీ కమిటీలోని ఆరుగురిలో నలుగురు మిగతా 2లో..

### ప్రజా నాడి






## మల్లన్న సాగర్‌లోకి గోదావరి జలాలు

### కాళేశ్వర ఎత్తిపోతల వద్ద మోటర్లు ఆన్

సిద్దిపేట (ప్రజా మంటలు): కాళేశ్వర జలాల విడుదలపై బీఆర్ఎస్ పోరాటం ఫలించిందని ప్రకటించుకుంది. మల్లన్నసాగర్‌లోకి సాగునీటిని ప్రభుత్వం విడుదల చేసింది. రంగనాయక సాగర్ నుంచి మల్లన్నసాగర్‌లోకి నీటిని ఎత్తిపోస్తున్నది. గోదావరి జలాలు సముద్రంపాలవుతున్నా రాజకీయ కక్షతో ప్రభుత్వం కాళేశ్వరం నుంచి నీటిని విడుదల చేయలేదని ఇప్పటికే ఆ పార్టీ ఆరోపించింది. దీంతో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు ఉద్యమ బాటపట్టారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్‌రావు హెచ్చరికలతో దిగివచ్చిన ప్రభుత్వం కాళేశ్వరం పరిధిలోని రిజర్వాయర్లకు నీటిని విడుదల చేస్తున్నదని తెలిపింది. వర్షాభా పరిస్థితులతో సిద్దిపేట జిల్లాలోని రిజర్వాయర్లు వట్టిపోతున్నాయని, కాళేశ్వర మిగతా 2లో..

## ఐదుగురు సీనియర్ ఐపీఎస్‌లకు ప్రమోషన్

**డిజిలుగా ప్రమోట్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు**

హైదరాబాద్, (ప్రజా మంటలు): రాష్ట్రంలో పలువురు సీనియర్ ఐపీఎస్ అధికారులకు పదోన్నతులు లభించాయి. అదనపు డీజీలుగా ఉన్న ఐదుగురు అధికారులను డీజీలుగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డితోపాటు అభిలాష బిస్త్, సౌమ్య మిశ్రా, షికా గోయల్‌ను డీజీలుగా ప్రమోట్ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జీవో విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ డైరెక్టర్‌గా అభిలాష బిస్త్, జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా, సీఐడీ చీఫ్ షికా గోయల్ పనిచేస్తున్నారు. వారు అవే స్థానాల్లో కొనసాగుతారని ఆదేశాల్లో పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# హైదరాబాద్‌కు మరో దిగ్గజం

అని స్పష్టం చేశారు. పెట్టుబడుల కోసం అమెరికాలో సీఎం రేవంత్ రెడ్డి బిజీగా ఉన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి అమెరికాలో చేస్తున్న మీటింగుల విశ్వసనీయత మీద తెలంగాణ ప్రజలకు ఎటువంటి అనుమానాలు అవసరం లేదని తెలిపారు. అన్ని విషయాలు చెక్ చేసిన తర్వాతే మీటింగ్‌లు చేస్తున్నామని జయేష్ రంజన్ వీడియోలో స్పష్టం చేశారు. ఫైనాన్షియల్ సర్వీసెస్లో ప్రపంచంలో పేరొందిన చార్లెస్ స్క్వాబ్ కంపెనీ హైదరాబాద్‌లో తమ సంస్థను నెలకొల్పేందుకు సిద్ధమైంది. అమెరికా పర్యటనలో భాగంగా డల్లాస్‌లో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుతో ఈ కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు డెన్నిస్ హోవార్డ్, రామ బొక్కా సారథ్యంలో ప్రతినిధులు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా టెక్నాలజీ అండ్ డెవెలప్?మెంట్? సెంటర్ ఏర్పాటుపై కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. హైదరాబాద్‌లో ఈ కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కంపెనీ కార్యకలాపాలను వేగవంతం చేసేందుకు అవసరమైన మార్గదర్శనం చేస్తామని చెప్పారు. తమ కంపెనీ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతుకు కంపెనీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు ఛా÷–ల్గ÷స్ స్క్వాబ్ తుది అనుమతుల కోసం వేచి చూస్తోంది. త్వరలోనే తమ ప్రతినిధి బృందాన్ని హైదరాబాద్‌కు పంపించనున్నట్లు తెలిపింది. ఈ కంపెనీ విస్తరణతో ఆర్థిక సేవల రంగంలోనూ హైదరాబాద్ ప్రపంచం దృష్టిని ఆకర్షించనుంది. మరోవైపు అమెరికా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్.. ఆపిల్ సంస్థ హెడ్ క్వార్టర్ ఆపిల్ పార్క్ వెళ్లనున్నారు. ఆపిల్ మ్యానిఫాక్చర్ టీమ్‌తో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి భేటీ కానున్నారు. ట్రినేట్ కంపెనీ సీఈఓతో చర్చించనున్నారు. ఆరమ్ గ్రూప్ ఆఫ్ కంపెనీతో భేటీ అయి హైదారాబాద్‌లో ఆ కంపెనీ డేటా సెంటర్స్ విస్తరణ కోసం చర్చలు నిర్వహించనున్నారు. పలువురు టెక్ కంపెనీల ప్రతినిధులతో లంచ్ మీటింగ్‌లో పాల్గొననున్నారు. అంగెన్ సంస్థ సీనియర్ లీడర్‌షిప్‌తో పెట్టుబడులపై చర్చలు నిర్వహించ నున్నారు. ఎలక్ట్రానిక్ పరికరాల సంస్థ రెనేశాస్ తో, మ్యానిఫాక్చర్ సంస్థ అమాట్‌తో ఇన్వెస్ట్‌మెంట్‌పై చర్చలు నిర్వహించనున్నారు. పలు బిజినెస్ సంస్థలతో రౌండ్ టేబుల్ సమావేశంలో రేవంత్ పాల్గొననున్నారు. అలాగే బుధవారం ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితో చర్చలు సఫలం కానున్నాయి. ఫోర్త్ సిటీ, మూసీ సుందరీకరణ, స్కిల్ యూనివర్సిటీ, ప్రజారోగ్య రంగాల్లో సహకారం అందించడానికి ప్రపంచ బ్యాంకు అంగీకరించింది. నిపుణులతో ఉన్నత స్థాయి కమిటీకి నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో 400 కోట్లు పెట్టుబడితో ఇన్జెక్టబుల్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వెయ్యి మందికి ఉద్యోగాలు కల్పించేలా వివింట్ సంస్థ కృషి చేస్తామని తెలిపింది. లైఫ్ సైన్సెస్ రంగంలో ఇన్నోవేషన్ డెవలప్మెంట్ కోసం కార్నింగ్ కంపెనీ సహకరిస్తామని తెలిపింది. అంకాలజీ, క్రిటికల్ కేర్ విభాగంలో సహకారం కోసం కార్నింగ్ కంపెనీతో తెలంగాణ సర్కార్ ఎంఓయూ కుదుర్చుకుంది.

## ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన భారత హాకీ జట్టు

దక్కిన సంగతి తెలిసిందే. దాదాపు 52 ఏళ్ల తర్వాత భారత హాకీ జట్టు వరుసగా 2 ఒలింపిక్స్‌లో పతకాలను దక్కించుకుంది. మొత్తంగా ఒలింపిక్స్?లో హాకీ జట్టుకు ఇది 13వ పతకం కావడం విశేషం.గురువారం జరిగిన కాంస్య పతక పోరులో 2-1తో స్పెయిన్‌పై గెలుపొందింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ (30వ నిమిషం, 33వ నిమిషం) రెండు గోల్స్ చేసి భారత్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. తొలి క్వార్టర్స్‌లో ఇరు జట్లు గోల్ చేయలేకపోయాయి. రెండో క్వార్టర్ ఆరంభంలో (18వ నిమిషం) స్పెయిన్ ఆటగాడు మార్క్ మిరల్లెస్ పెనాల్టీ స్ట్రోక్‌ను గోల్‌గా మార్చాడు. దీంతో ఆ జట్టు ఆధిక్యంలోకి వెళ్లింది. 29వ నిమిషంలో భారత్‌కు పెనాల్టీ కార్నర్ లభించింది. దానిని హర్మన్‌ప్రీత్ గోల్‌గా మలిచేందుకు ప్రయత్నించినా స్పెయిన్ గోల్‌కీపర్ అడ్డుకున్నాడు. వెంటనే మరో పెనాల్టీ కార్నర్ లభించగా భారత్ దానిని సద్వినియోగం చేసుకుంది. ఈ సారి హర్మన్‌ప్రీత్ ఎలాంటి పొరపాటు చేయకుండా బంతి గోల్ పోస్ట్‌లోకి పంపి స్కోరును 1-1తో సమం చేశాడు. మూడో క్వార్టర్ మొదలైన కాసేపటికే పెనాల్టీ కార్నర్‌తో హర్మన్‌ప్రీత్ మరో గోల్ చేశాడు. దీంతో భారత్ 2-1తో ఆధిక్యంలోకి వెళ్లింది. తర్వాత మూడు పెనాల్టీ కార్నర్‌లు సాధించిన ఇండియా వాటిని గోల్స్‌గా మలచలేకపోయింది. మ్యాచ్ మరో నిమిషంలో ముగుస్తుందనగా స్పెయిన్‌కు ఓ పెనాల్టీ కార్నర్ లభించింది. భారత గోల్ కీపర్ శ్రీజేశ్ దానిని అద్భుతంగా అడ్డుకున్నాడు. 60వ నిమిషంలో ప్రత్యర్థికి మరో పెనాల్టీ కార్నర్ రాగా.. సద్వినియోగం చేసుకోలేకపోయింది. ఒలింపిక్స్‌లో భారత్ 52 ఏళ్ల తర్వాత వరుసగా రెండు కాంస్య పతకాలు దక్కించుకుంది. టోక్యో ఒలిపిక్స్‌లోనూ భారత్ కాంస్యం గెలిచింది. అంతకుమందు 1968, 1972లో టీమ్‌ఇండియా కంచు మోగించింది.

## మల్లన్న సాగర్‌లోకి గోదావరి జలాలు

జాలాలతో వాటిని నింపి రైతాంగాన్ని ఆదుకోవాలని ఎమ్మె ల్యే హరీశ్‌రావు ఇటీవల నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి లేఖ రాసిన విషయం తెలిసిందే. దీంతో స్పందించిన ప్రభుత్వం అనంతగిరి రిజర్వాయర్ నుంచి నీటిని ఎత్తిపోసే పక్రియను ప్రారంభించింది. మంగళవారం రెండు మోటర్లను ఆన్‌చేయడంతో గోదావరి జలాలు రంగనాయకసాగర్‌లోకి పరుగులు పెట్టాయి. 3 టీఎంసీల సామర్థ్యంగల రంగనాయకసాగర్‌లోకి రెండు పంపుల ద్వారా 6600 క్యూసెక్కుల నీటిని ప్రాజెక్టులోకి ఎత్తిపోస్తున్నారు. తాజాగా రంగనాయక సాగర్ నుంచి మల్లన్నసాగర్‌లోకి నీటిని ఎత్తిపోస్తున్నారు. 50 టీఎంసీల సామర్థ్యంతో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం మల్లన్న సాగర్‌ను నిర్మించిన విషయం తెలిసిందే. ఇక కొండపోచమ్మ సాగర్‌కు గురువారం రాత్రికి గోదావరి జలాలు చేరనున్నాయి. శనివారం వరకు నీటిని ఎత్తిపోసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, అప్పటి వరకు నీటి లభ్యతను బట్టి గోదావరి జలాలు ఎత్తిపోయనున్నట్లు అధికారులు తెలిపారు. గోదావరి జలాలతో నింపుతుండటంతో ఆయకట్టు పరిధిలోని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్‌ఎస్ పోరాటంతోనే నీటి విడుదల జరిగిందని సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

## మేడిగడ్డ,సుంకిశాల పాపం బీఆర్‌ఎస్‌దే

సుంకిశాల కట్టింది తాము కాదని గత ప్రభుత్వం కట్టిందేనని స్పష్టం చేశారు. గోదావరి మేడిగడ్డతో పాటు సుంకిశాల పాపం కేసీఆర్ ప్రభుత్వానిదేనని తేల్చిచెప్పారు. 2021లో మొదలు 2023 జూలైలో సుంకిశాలను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వ పాపాలను తమపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారన్గ÷ర్ అయ్యారు. పాపాలను భరించలేక ఇప్పటికే ప్రజలు కేసీఆర్ ప్రభుత్వనికి బుద్ధి చెప్పారని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. పదోన్నతులపై ఉద్యోగులతో చర్చిస్తామని తెలిపారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని ఎస్పీడీసీఎల్ అధికారులకు భట్టి విక్రమార్క అదేశించారు. వర్షాకాలం సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై సంబంధింత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అంతర్జాతీయ పెట్టుబడులను దృష్టిలో పెట్టుకుని విద్యుత్ సరఫరాపై దిశానిర్దేశం చేశారు. ఎస్పీడీసీఎల్‌లో అంతర్గత బదిలీలు, ప్రమోషన్లపై కూడా ఆదేశాలు జారీ చేశామని అన్నారు. విద్యుత్ సరఫరాకు ఏదైనా ఇబ్బంది అయితే 1912 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజల కోసమే నిరంతరం ఎస్పీడీసీఎల్ పనిచేస్తోందని మర్చిపోవద్దని అన్నారు.

## యధాతథంగా ద్రవ్య పరపతి విధానం

పాలసీ రేటును యథాతథంగా ఉంచాలనే నిర్ణయానికి అనుకూలంగా ఓటు వేశారని శక్తికాంత దాస్ చెప్పారు. ముఖ్యంగా.. సెంట్రల్ బ్యాంక్ నుంచి బ్యాంకులు డబ్బు తీసుకునే రేటు. రెపో రేటు స్థిరంగా ఉండటంతో మన రుణ వాయిదాలో ఎలాంటి మార్పులు చేర్పులు ఉండబోవు. రెపో రేటు తగ్గితే మన హోమ్ లోన్, పర్సనల్ లోన్, కార్ లోన్ వాయిదా తగ్గుతుంది. ఆర్‌బీఐ చివరిసారిగా గతేడాది ఫిబ్రవరిలో రెపో రేటును మార్చింది. ఆ తర్వాత 0.25 శాతం పెరిగి 6.50 శాతానికి చేరుకుంది. ఆహార పదార్థాల ధరలు పెరగడంతో ఏప్రిల్ - మే వరకూ స్థిరంగా ఉన్న ద్రవ్యోల్బణం.. జూన్‌లో మళ్లీ పెరిగింది. 2024-25లో వాస్తవ జీడీపీ వృద్ధిరేటు అంచనా 7.2 శాతం కాగా.. ఒకటి, రెండు, నాలుగో త్రైమాసికంలో 7.2 శాతం, మూడో క్వార్టర్‌లో 7.3 శాతంగా ఉండే అవకాశం. ఆహార ద్రవ్యోల్బణం అనేది నైరుతి రుతుపవనాల కారణంగా దిగొచ్చే అవకాశం ఉంది. 2024-25లో ద్రవ్యోల్బణం 4.5 శాతం.. రెండో త్రైమాసికంలో 4.4శాతం.. మూడో త్రైమాసికంలో 4.7శాతం .. నాలుగో త్రైమాసికంలో 4.3 శాతంగా ఉండవచ్చు. భారత కరెన్సీ రూపాయి మారకం విలువ విషయానికి వస్తే.. పరిమిత శ్రేణిలోనే ఉంది. భారత విదేశీ మారక నిల్వలు ఆగస్టు రెండు నాటికి రికార్డ్ స్థాయిలో 675 బిలియన్ డాలర్లకు చేరవచ్చు. రిటైల్ ఇన్వెస్టర్లకు ప్రత్యామ్నాయ పెట్టుబడి అవకాశాలు ఒకవైపు పెరుగు తుంటే.. బ్యాంకుల డిపాజిట్లు తగ్గుతున్నాయి. ఈ నేపథ్యంలో బ్యాంకులు క్రెడిట్ డిమాండ్‌ను అందుకోవ డంలో ఇబ్బంది పడుతున్నాయి. వ్యక్తిగత రుణ వితరణలో గణనీయ వృద్ధిని పర్యవేక్షించాల్సిన అవసరం ఉంది. టాపప్ లోన్లు, బంగారు రుణాలను ఇవ్వడంలో ఆర్థిక సంస్థలు పెద్దగా నిబంధనలను పాటించడం లేదు. ఇలాంటి వాటిని అరి కట్టాలి. ఇక ఆర్బీఐ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా ట్యాక్స్ టాక్స్ పేమెంట్లపై యూపీఐ లిమిట్‌ను పెంచుతూ నిర్ణయం తీసున్నారు. గతంలో రూ. లక్ష రూపాయలు ఉండే యూపీఐ లిమిట్‌ను రూ.5 లక్షలకు పెంచినట్టు ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. అంటే ఇప్పుడు యూపీఐ ద్వారా ఒకేసారి రూ. లక్ష వరకూ చెల్లించవచ్చు. కేవలం కొద్ది గంటల్లోనే చెక్ క్లియరెన్స్‌కు చర్యలు తీసుకోవాలని ఆర్‌బీఐ గవర్నర్ ప్రతిపాదించారు. పాత ఇంటి రుణంపై అదనపు రుణం తీసుకుంటున్న తీరుపై శక్తికాంత దాస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇకపై

ట్యాక్స్ చెల్లించేవారు రూ.5 లక్షల వరకూ ఎలాంటి ఇబ్బందీ లేకుండా యూపీఐతోనే చేయవచ్చు. దీనికి ఎలాంటి అదనపు చార్జీలు వేయరు. చెల్లింపులు డెబిట్ లేదంటే క్రెడిట్ కార్డులతో చేస్తే మాత్రం కొంత చార్జీలు పడతాయి. ఆర్బీఐ ఇలా చార్జీలు పెంచడమనేది కొత్తేమీ కాదు.. గతంలోనూ పలు మార్లు పెంచింది. అంతకుముందు 2023 డిసెంబర్‌లోనే హాస్పిటల్, ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ వంటి వాటికి చేసే యూపీఐ పేమెంట్ లిమిట్‌ను ఆర్బీఐ రూ. 5 లక్షలకు పెంచింది. ప్రస్తుతం పన్ను చెల్లింపుల పరిమితిని కూడా పెంచేసింది. సాధారణ యూపీఐ ట్రాన్సాక్షన్ లిమిట్ విషయంలో మాత్రం మార్పేమీ చేయలేదు. అది గరిష్టంగా రూ. లక్ష మాత్రమే ఉంది.

ఇక గంటల్లోనే చెక్కుల క్లీయరెన్స్

డిజిటల్ యుగంలోనూ బ్యాంకింగ్ సేవల్లో ఏదైనా ఆలస్యం అవుతోందీ అంటే అది చెక్కుల క్లియరెన్సే అని చెప్ప తప్పదు. ఎవరైనా తమ పేరు మీద చెక్కు ఇస్తే దాన్ని నగదు రూపంలో మార్చుకోవడానికి ప్రస్తుతం రెండ్రోజుల సమయం పడుతోంది. ఇతర మార్గాల్లో సత్వరమే నగదు లభిస్తున్న ఈ రోజుల్లో చెక్కులు మాత్రం రోజుల గడువు తీసుకుంటున్న వేళ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దీనిపై దృష్టిసారించింది. కొన్ని గంటల్లోనే చెక్కు క్లియరెన్స్ జరిగేలా సంబంధిత పక్రియలో కీలక మార్పును ప్రకటించింది. ఆర్‌బీఐ ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాల వెల్లడి సందర్భంగా చెక్కులకు సంబంధించి ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఈ ప్రకటన చేశారు. చెక్కుల క్లియరెన్సుకు ప్రస్తుతం టీ-1 విధానం అమలవుతోందని చెప్పారు. దీన్ని కొన్ని గంటలకు తగ్గించాలనుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం ప్రస్తుతం అవలంబిస్తున్న చెక్ ట్రంకేషన్ సిస్టమ్ విధానంలో మార్పులు చేయనున్నారు. బ్యాచ్‌ల వారీగా ప్రాసెసింగ్ కాకుండా.. ఇకపై 'ఆన్ రియలైజేషన్ సెటిల్‌మెంట్' విధానాన్ని అవలంబించనున్నట్లు చెప్పారు. బ్యాంకు పని గంటల్లో చెక్కును స్కాన్ చేసి, ప్రజెంట్ చేసి, కొన్ని గంటల్లోనే పాస్ చేయాల్సి ఉంటుందని చెప్పారు. దీనివల్ల కొన్ని గంటల్లోనే చెక్కు క్లియరెన్స్ పూర్తవుతుందని పేర్కొన్నారు. దీనికి సంబంధించి పూర్తి మార్గదర్శకాలను త్వరలో జారీ చేయనున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. వినియోగదారుల బ్యాంకింగ్ అనుభవాన్ని మరింత మెరుగుపరిచే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఇక నిరంతర చెక్ క్లియరెన్స్‌ను చేపట్టాలన్నారు.

## పెండింగ్ డిఏ లను వెంటనే ప్రకటించాలి

**తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు**

మెట్ పల్లి ఆగస్ట్ 08 (ప్రజామంటలు): నిత్యా అవసరాల ధరలు విపరీతంగా పెరిగినందున ధరలకు అనుగుణంగా, ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు కేంద్ర ప్రభుత్వం నిర్ణీత గడువులోగా కరువు భత్యం మంజూరు చేస్తున్నది. దానికి అనుగుణంగా రాష్ట్రంలో కూడా వేతన జీవులకు దామాషా పద్ధతిన కరువు భత్యం డి ఏ వెంటవెంటనే మంజూరు చేయాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం టీ జీ యు యస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునవాత్ రాజు,ప్రధాన కార్యదర్శి జరుపుల గోవింద్ లు ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు.జులై 2022 నుండి రావాల్సిన నాలుగు విడతల 14.56 శాతం డీఏ మంజూరు చేయాల్సి ఉండగా ఉత్తర్వులు నేటికి విడుదల చేయకపోవడం శోచనీయం అన్నారు. దీనితో పాటుగా ఉద్యోగ, ఉపాధ్యా యుల వేతన, ఇతర సప్లమెంటరీ బిల్లులు ఈ కుబేరులో చాలా కాలం నుంచి పెండింగ్ లో ఉన్నాయని, ఉద్యోగుల జీతం నుంచి మినహాయించిన జీపీఎఫ్ నుండి అడ్వాన్సులు, పాక్షిక చెల్లింపుల బిల్లులు సైతం నెలల తరబడి ఈ కుబేర్ లో పెండింగ్ పెట్టడం వల్ల ఉపాధ్యా యులు



కాలంలో డబ్బులు అందక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పై అంశాలను పరిశీలించి పెండింగ్లో ఉన్న నాలుగు డిఏ లను మంజూరు చేయాలని అలాగే ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లుల మంజూరు కై సత్వరం చర్యలు చేపట్టాలని కోరారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వెంటనే రాష్ట్రంలో కూడా కరువు భత్యం ప్రకటించేలా శాశ్వత విధాన నిర్ణయాన్ని ప్రకటించి మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా తెలంగాణ నిలవాలని వారు ఆకాంక్షించారు.

## వక్ఫ్ సవరణ బిల్లుపై రగడ

**- పార్లమెంటులో బిల్లును వ్యతిరేకించిన ఇండియా కూటమి**

**- అంగీకరించేది లేదన్న ఎంఐఎం**

**- జేపీసీకి పంపుతున్నట్లు మంత్రి కిరణ్ రిజు వెల్లడి**

న్యూఢిల్లీ (ప్రజామంటలు): వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు తెచ్చే దిశగా రూపొందించిన సవరణ బిల్లు గురువారం లోక్‌సభ ముందుకొచ్చింది. దీనిపై విపక్షాల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీని పంపుతామని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. పార్లమెంట్



సమావేశాల్లో భాగంగా కిరణ్ రిజిజు గురువారం దీన్ని లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై సభలో చర్చ ప్రారంభించారు. ఈ సందర్భంగా విపక్ష నేతలు మాట్లాడుతూ కేంద్రంపై ధ్వజమెత్తారు. ఈ బిల్లు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, మతపరమైన విభజనకు దారితీస్తుందని కాంగ్రెస్ దీన్ని ఖండించింది. ముస్లింల హక్కుల్ని లాక్కునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, దీనిని తాము అంగీకరించేదే లేదని విపక్ష నేతలు భగ్గుమన్నారు. అయితే, విపక్షాల ఆరోపణలను కిరణ్ రిజిజు తోసిపుచ్చారు. సచార్ కమిటీ నివేదిక మేరకు బిల్లును రూపొందించాం. బిల్లుపై దేశవ్యాప్తంగా సంప్రదింపులు జరిపాం. దీని వల్ల మతపరమైన స్వేచ్ఛకు ఆటంకం ఉండదు. ఇతరుల హక్కులను హరిస్తుందనే ప్రశ్నే ఉత్పన్నం కాదు. ఇప్పటివరకు హక్కులు పొందని వారికి దీంతో ప్రయోజనం చేకూరుతుంది. వక్ఫ్ బోర్డులను మాఫియా ఆక్రమించిందని చాలా మంది ఎంపీలు చెప్పారు. కొందరు ఎంపీలు వ్యక్తిగతంగా ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. కొన్ని పార్టీలు సిద్ధాంతపరంగా మద్దతు ఇవ్వలేమని చెప్పాయి. వక్ఫ్ బోర్డులో వివిధ మతాల సభ్యులుండాలని మేం చెప్పట్లేదు. పార్లమెంట్ సభ్యుడు మాత్రం బోర్డులో ఉండాలంటున్నాం అని కేంద్రమంత్రి వివరించారు. అయితే, విపక్షాల అభ్యంతరాల నేపథ్యంలో ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపనున్నట్లు రిజిజు వెల్లడించారు. వక్ఫ్ పాలకవర్గాల్లో మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెంచుతూ పాలనలో మహిళల భాగస్వామ్యం తప్పనిసరి చేసే విధంగా ఈ కొత్త బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. ఈ మేరకు 1995 నాటి వక్ఫ్ చట్టంలో దాదాపు 40 సవరణలు చోటుచేసుకోనున్నాయి. ముస్లిం సమాజం నుంచి వస్తున్న డిమాండ్ల మేరకే ఈ మార్పులు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెప్పాయి. కొత్త బిల్లు అమలులోకి వస్తే జిల్లా కలెక్టర్లు రూపొందించిన వాస్తవ అంచనా విలువల మేర వక్ఫ్ బోర్డులు తమ ఆస్తులను తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. భాజపా సర్కారు ఎప్పట్నుంచో ఈ సవరణల గురించి ఆలోచిస్తోందని, ఇది సరైన నిర్ణయం కాదని ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఇదివరకే ఈ బిల్లును వ్యతిరేకించింది. ఈక్రమంలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై పార్లమెంట్ లో చర్చ సందర్బంగా రచ్చ రచ్చ అయింది. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ప్రతిపక్ష ఇండియా కూటమి వ్యతిరేకించింది. వక్ఫ్ బోర్డులో కేంద్రం జోక్యంపై ఎంఐఎం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. కేంద్రం చేసిన సవరణలను ఇండియా కూటమి సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో వక్ఫ్ బోర్డును బిల్లును జేపీసీకి అప్పగించింది కేంద్రం. వక్ఫ్ (సవరణ) బిల్లు 2024 ఆస్తి నిర్వహణపై వక్ఫ్ బోర్డుల అధికారాన్ని పరిమితం చేయడం, ప్రభుత్వ పర్యవేక్షణను పెంచడం ఈ సవరణ బిల్లు లక్ష్యం. మూల్యాంకనం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వక్ఫ్ ఆస్తులను తప్పనిసరిగా నమోదు చేయాలి. చట్టం ప్రారంభానికి ముందు లేదా తర్వాత వక్ఫ్ ఆస్తులుగా గుర్తించిన ప్రభుత్వ ఆస్తులు వక్ఫ్ ఆస్తులుగా పరిగణించబడవు. జిల్లా కలెక్టర్ ఆస్తి వక్ఫ్ లేదా ప్రభుత్వ భూమి అని నిర్ణయిస్తారు, వారి నిర్ణయం అంతిమంగా ఉంటుంది. కలెక్టర్ రెవెన్యూ రికార్డులను అప్‌డేట్ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తారు. కలెక్టర్ నివేదిక అందే వరకు వక్ఫ్ ఆస్తులను గుర్తించరు. వక్ఫ్ బోర్డు నిర్ణయాలకు సంబంధించిన వివాదాలు ఇప్పుడు హైకోర్టులను ఆశ్రయించవచ్చు. మౌఖిక ప్రకటనల ఆధారంగా ఆస్తిని వక్ఫ్‌గా పరిగణించే నిబంధనలను బిల్లు తొలగిస్తుంది. కంఎ÷–టోల్రర్, ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా లేదా నియమించబడిన అధికారులచే నియమించబడిన ఆడిటర్లచే వక్ఫ్ ఆస్తుల ఆడిట్‌లను ఆదేశించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ , రాష్ట్ర బోర్డులలో మహిళా ప్రాతినిధ్యం ఉండేలా సవరణలు కూడా కోరుతున్నాయి. 1995 నాటి వక్ఫ్ బోర్డుల చట్టానికి కేందప్రభుత్వం ప్రతిపాదించిన మార్పులు రాజకీయ చర్చకు దారితీశాయి. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 26 ప్రకారం ముస్లిం సమాజం వారి భూమి, ఆస్తులు , మతపరమైన వ్యవహారాలను నిర్వహించే స్వేచ్ఛ నుండి తొలగించడానికి ఈ సవరణలు తీసుకొస్తున్నారని అని ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి. వక్ఫ్ బోర్డులను నియంత్రించాల్సిన అవసరం ఉందని ముస్లిం సమాజమే కోరుకుంటుందని అధికార ఎన్‌డిఏ వాదిస్తోంది. వక్ఫ్ ఆస్తి అనేది ఒక దస్తావేజు ద్వారా దేవుని పేరు మీద ధార్మిక ప్రయోజనాల కోసం అంకితం చేయబడిన స్థిరాస్తులను సూచిస్తుంది. ఇది అధికారిక డాక్యుమెంటేషన్‌కు ముందు నాటిది కావడంతో చాలా కాలం పాటు ఉపయోగించిన ఆస్తులను కూడా వక్ఫ్ ఆస్తులుగా పరిగణించవచ్చు. ఈ ఆస్తులు పబ్లిక్ ధార్మిక ప్రయోజనాల కోసం లేదా ఒక వ్యక్తి వారసులకు ప్రైవేట్ ప్రయోజనం కోసం కేటాయించబడతాయి. వక్ఫ్ ఆస్తులు బదిలీ చేయబడవు. భగవంతుని పేరు మీద శాశ్వతంగా ఉంచబడతాయి. ఆదాయం సాధారణంగా విద్యా సంస్థలు, శ్మశానవాటికలు, మసీదులు, ఆశ్రయాలకు నిధులు సమకూరుస్తుంది. అనేక మంది ముస్లింలకు ప్రయోజనం చేకూరుస్తుంది.

## జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా !

**- అక్టోబర్‌లో పునరుద్ధరించే అవకాశం..**

**- కేంద్ర సహాయ మంత్రి అథవాలే కీలక వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ (ప్రజామంటలు): ప్రస్తుతం కేంద్రపాలిత ప్రాంతంగా ఉన్న జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించే అంశంపై కేంద్ర సహాయ మంత్రి, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు రాందాస్ ఆఠవాలే కీలక వ్యాఖ్యలు చేశారు.అక్టోబర్‌లో రాష్ట్ర హోదా పునరుద్ధరణతో పాటు ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందన్నారు. శ్రీనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "అక్టోబర్‌లో మహారాష్ట్ర, హరియాణా, ఝార్ఖండ్‌లలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అందువల్ల, బహుశా జమ్మూకశ్మీర్‌కు కూడా రాష్ట్ర హోదా పునరుద్ధరణతో పాటు అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై ప్రకటన అక్టోబర్‌లో వెలువడే అవకాశం ఉంది. ఎన్నికలు జరిగినప్పుడు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలి. లోక్‌సభ ఎన్నికల సమయంలో భారీగా తరలివచ్చి ఓట్లు వేసినందుకు అభినందనలు. జమ్మూకశ్మీర్ పురోగమిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో ఓటు వేయాలి" అని విజ్ఞప్తి చేశారు.ఎన్డీయేలో భాగస్వామిగా ఉన్న తన రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా సైతం జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో 10 నుంచి 15 మంది అభ్యర్థులను బరిలో దింపుతుందని అఠవాలే ప్రకటించారు. ఆర్టికల్ 370ని రద్దు చేసిన సమయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా జమ్మూకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అంతకముందు లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాతో రాజ్‌భవన్‌లో ఆఠవాలే సమావేశమయ్యారు. జమ్మూ కశ్మీర్‌లో శాంతి నెలకొన్నప్పటికీ కొన్ని శక్తులు ఆటంకాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఎల్జీ తనతో చెప్పారన్నారు. ఎన్డీయే ప్రభుత్వంలో రాందాస్ అఠవాలే ప్రస్తుతం కేంద్ర సామాజిక న్యాయం, సాధికారిత శాఖ సహాయ మంత్రిగా కొనసాగుతున్నారు.

# వీధికుక్కల పట్ల మానవీయ దృక్పధం కలిగి ఉండాలి

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ ఆగస్ట్ 08 (ప్రజామంటలు): స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా అన్ని పశువైద్య కేంద్రాలలో కుక్కలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన శిబిరంలో లి జిల్లా కలెక్టర్ శ్రీ రిజ్వాన్ భాషా షేక్‌లి ముఖ్య అతిథిగా పాల్గొని వీధి కుక్కల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేస్తూ వాటి పట్ల మానవీయ దృక్పధంతో ఉండాలన్నారు. పెంపుడు కుక్కలకు తప్పకుండ వ్యాక్సిన్ వేయించాలన్నారు. కుక్క కరిచాక ఆందోళన చెందకుండా వెంటనే టీకా వేయించుకోవాలన్నారు. నిరంతరం ఈ టీకా మీద పి హెచ్ సి లలో, సబ్ సెంటర్ లలో అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా వీధికుక్కల సర్వే చేపట్టామని దీని ద్వారా ఏజిపి లో, ఏ వార్డ్ లో ఎక్కువ వీధికుక్కలు ఉన్నాయో తెలుస్తుందన్నారు. అనంతరం వాటికి అనిమల్ బర్త్ కేర్ ప్రకారం రక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. ఎక్కడ... ఎక్కువ వీధికుక్కలు ఉన్నాయో విడతల వారీగా వాటికి ముందు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకోవాలని, ఎక్కడ పడితే అక్కడ మిగిలిపోయిన ఆహారాన్ని పడేయ్యడం వల్ల వీధికుక్కలు అక్కడికి వచ్చే అవకాశం ఉంటుందన్నారు.

వీధికుక్కలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో కిరాణం లేదా మార్కెట్ కి గాని ఫుడ్ ఐటమ్స్ తీసుకుని పిల్లలకు లేదా వృద్ధులకు, సీనియర్ సిటిజన్ వాళ్ళకు చెప్పేటప్పుడు ఆకలితో ఉన్న అక్కడి కుక్కలు వారి మీదకు దాడి చేయకుండా జాగ్రత్తగా ఎలా రావాలో కుటుంబ సభ్యులు అవగాహన కల్పించాలన్నారు. వీధికుక్కల పట్ల వ్యవహరించవలిసిన తీరు పైన ప్రతి స్కూల్ లో, కాలేజ్ లో యువత కి పేట్ అసోసియేషన్ వారు, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు అవగాహన ఇవ్వాలన్నారు. తన్నడం, కొట్టడం లాంటి పనులు చేయకుండా వాటి పట్ల ఎలా ఉండాలో వారికి చెప్పాలన్నారు. పెంపుడు కుక్కలను రక్షించుకుంటూనే వీధికుక్కలతో కూడా మంచిగా వ్యవహరించాలన్నారు. వీధి కుక్కలకు శస్త్ర చికిత్స ఒక్కటే మార్గం కాదని అందరూ మానవీయ దృక్పధంతో వ్యవహరించాలన్నారు

**వీధికుక్కల దాడి అనేది సామాజిక సమస్య:**

అందరు బాధ్యత తీసుకుంటేనే కుక్కల దాడి సంఘటనలు తగ్గుతాయన్నారు. శిబిరంలో 54 కుక్కలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో శ్రీ పి వెంకటేశ్వర్లు మున్సిపల్ కమిషనర్, జిల్లా వైద్యాధికారి, డాక్టర్ రవీందర్ గౌడ్, జిల్లా పశు వైద్యాధికారిడాక్టర్ ఎస్ ఎల్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## సుంకిశాల రిటెయినింగ్ వాల్ డ్యామేజీకి గత ప్రభుత్వమే కారణం

ఎల్కతుర్తి ఆగస్ట్ 08 (ప్రజామంటలు): ఎల్కతుర్తిలో రైతు వేదిక సభ జరుపుతూ మాట్లాడిన పొన్నం ప్రభాకర్ గౌడ్ విలేకరుల సమావేశంలో.... నాగార్జునసాగర్ జలాశయం డెడ్‌స్టోరేజీ ఆధారంగా హైదరాబాద్‌కు కృష్ణాజలాల తరలింపు కోసం చేపట్టిన సుంకిశాల పథకంలో భాగంగా సొరంగాల్లోకి సాగర్ జలాలు రాకుండా ఉండేందుకు రక్షణగా నిర్మించిన కాంక్రీట్ గోడ (రిటెయినింగ్ వాల్) డ్యామేజీకి గత ప్రభుత్వమే కారణమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎల్కతుర్తి లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలోనే గోడ డిజైన్, ప్లాన్, నిర్మాణం జరిగిందని, అప్పటి లోపభూయిష్ట విధానాలతోనే గోడ కూలిందని తెలిపారు. గేట్లు ఏర్పాటు చేసే సమయంలో నాగార్జున సాగర్ వరద రావడం వలన గోడ కూలిందని, దాదాపు 15 కోట్ల నష్టం వాటిల్లిందని, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని చెప్పారు. ఈ ఘటనపై ప్రభుత్వం విచారణకు ఆదేశించినట్లు వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మాదిరిగా సాంకేతికమైన సలహాలు, సూచనలు లేకుండా చేసినట్లు ఈ గోడ కూలిపోయిన ఘటనకు బీఆర్ఎస్ దే బాధ్యతన్నారు. ఎంక్వైరీ కమిటీ నివేదిక వచ్చిన తరువాత బాధ్యులపై చర్యలు తీసుంటామని స్పష్టం చేశారు. ప్రజా పాలన వచ్చిన తరువాత రాష్ట్ర ప్రయోజనాల కోసం సీఎం రేవంత్ రెడ్డి విదేశాలకు వెళ్లారని, ఆ కార్యక్రమాలను అభాసుపాలు చేయడానికి గత ముఖ్యమంత్రి కేసీఆర్, నాయకులు అవహేళన చేయడం బాధాకరమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు అధికారులతో ముఖ్యమంత్రి పర్యటిస్తున్నారని చెప్పారు. పర్యటనను కుటుంబ పర్యటనగా తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో వాళ్లు పనులు చేయలేదని, తెలంగాణ ఆగం కావాలని, అప్పుల ఊబిలో కూరుకుపోవాలని కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు.

## ఎస్‌ఎల్‌బిసిని నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం మండలి ఛైర్మన్ గుత్తా సంచలన వ్యాఖ్యలు



నల్లగొండ (ప్రజామంటలు): సుంకిశాల నిధులను ఎస్ఎల్ బీసీ సొరంగానికి కేటాయించి ఉంటే ఇప్పటికే పూర్తి జరిగి, గ్రావిటీ ద్వారా ఈజీగా వాటర్ వచ్చే అవకాశం ఉండేదని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేం దర్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను గత ప్రభుత్వం పట్టించుకోకుండా, పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. పెండింగ్ ప్రాజెక్టులపై సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పటికే అధికారులను ఆదేశించి, పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. వచ్చే రెండేళ్లలో నక్కలగండి, పెండ్లిపాకల ప్రాజెక్టులను పూర్తిచేసి హైదరాబాద్‌కు తాగునీరు అందిస్తామన్నారు. పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి, బునాదిగాని ఆయకట్టు కాలువల నిర్మాణం, లైనింగ్ పూర్తి చేయాలన్నారు

## ద్విచక్ర వాహనదారులకు కౌన్సిలింగ్ జమ్మికుంట టౌన్ సిఐ వరగంటి రవి



జమ్మికుంట ఆగస్ట్ 08 (ప్రజామంటలు): జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం పట్టణ సీఐ వరగంటి రవి, ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలతో పాటు నెంబర్ ప్లేట్ లేని వాహనాలను పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, మైనర్లకు వాహనాలు ఇస్తే వాహన యజమానిపై కేసులు నమోదు చేస్తామని నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపిన కేసులు నమోదు చేస్తామని త్రిబుల్ రైడ్ చేస్తే పెనాల్టీ తో పాటు కేసు నమోదు చేస్తామని సీఐ తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని మీ పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే వారికి వాహనాలు ఇవ్వకూడదని సిఐ తెలిపారు. గురువారం నిర్వహించిన తనిఖీల్లో సుమారు 60 వాహనాల వరకు పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం వాహన యజమానులతో సిఐ మాట్లాడి నెంబర్ ప్లేట్ లేని వాహనదారులకు జరిమానా విధిస్తూ త్రిబుల్ రైడ్ చేసిన వారిని సైతం కౌన్సిలింగ్ నిర్వహించి జరిమానా విధించారు.

ఇంకొకసారి ఇలాంటివి పునరావృతం అయితే జరిమానాతో పాటు కేసు నమోదు చేసి జైలుకు పంపించాల్సి ఉంటుందని సిఐ వాహన యజమానులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి ఎస్సై టి వివేక్ తో పాటు స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## లే అవుట్ రెగ్యులరేషన్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

జనగామ ఆగస్టు 08 (ప్రజామంటలు): లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్.ఆర్.ఎస్.) దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశమందిరంలో లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం కొరకు చేసుకున్న దరఖాస్తుల అనుమతుల పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తేదీ. 26-8-2020 నుండి జిల్లాలో లేఅవుట్ క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. జిల్లాలో 281 గ్రామపంచాయతీలు ఉండగా 151 గ్రామపంచాయతీలలోనే ఈ దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. జిల్లాలోని చిల్పూర్, స్టేషన్ ఘన్పూర్, జాఫర గడ్ మండలాలు కుడా పరిధిలో ఉన్నట్లు తెలియజేశారు. చేసుకున్న దరఖాస్తు లను రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులతో పాటు పంచాయతీ సెక్రెటరీ బృందంగా ఏర్పడి క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించాలన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు శిక్షణ ఇస్తామన్నారు. ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, పంచాయతీ అధికారి స్వరూప, ఎంపీడీవోలు, ఎంపిఓలు, పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.







## మర్యాదపూర్వకంగా జిల్లా అదనపు కలెక్టర్‌ను కలిసిన జిల్లా నూతన ఇంటర్మీడియట్ విద్యాధికారి

జగిత్యాల ఆగస్ట్ 08 (ప్రజామంటలు): జిల్లా నూతన ఇంటర్మీడియట్ విద్యాధికారిగా నియమింపబడిన డా. కె. వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు మర్యాదపూర్వ కలిసి పూల బొకే అందజేశారు. ఇదిలా ఉండగా జిల్లా ప్రభుత్వ మరియు ప్రైవేటు ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపల్ అసోసియేషన్ సభ్యులు, ప్రభుత్వ లెక్చరర్ల సంఘ సభ్యులు, ఇంటర్ విద్య నాన్ టీచింగ్ సంఘ సభ్యులు, జిల్లా లైబ్రరీ సంఘ సభ్యులు, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉస్మానియా మెడికల్ కాలేజీకి ఐ.ఎస్.ఓ. 9001-2015 గుర్తింపు



సికింద్రాబాద్ ఆగస్టు 08 (ప్రజామంటలు): ఉస్మానియా మెడికల్ కళాశాల ఐఎస్ఓ-9001-2015 గుర్తింపు దక్కింది. ఈ మేరకు గురువారం ఆ సంస్థ ప్రతినిధి శివయ్య గుర్తింపు పత్రాన్ని కళాశాల డాక్టర్ నరేంద్ర కుమార్ కు అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో రెండోసారి కూడా ఐఎస్ఓ గుర్తింపు తమ కళాశాలకు దక్కడం అభినందనీయం అని అన్నారు. కాలేజీలో అందిస్తున్న నాణ్యమైన విద్య ప్రమాణాలు భద్రత సామర్థ్యం కళాశాలలోని గ్రీన్ ఎన్విరాన్మెంట్, మంచి బోధన, కళాశాలలోని అన్ని స్థాయిల ఉద్యోగుల కృషి వలన ఇంతటి గుర్తింపు లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లు డాక్టర్ శంకర్, డాక్టర్ పద్మావతి, ఏడి డాక్టర్ శ్రీధర్ చారి, మాజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టక్యుద్దీన్ పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల ఓటర్ లిస్ట్ రూపకల్పనకు చర్యలు



జనగామ ఆగస్ట్ 08 (ప్రజామంటలు): కొత్త గ్రామపంచాయతీలు ఏర్పడిన నేపథ్యంలో గ్రామాల వారీగా ఓటర్ల నివేదిక రూపొందించేందుకు పక్కా ప్రణాళిక అవసరమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పంచాయతీ ఎన్నికల కొరకు ఓటర్ల లిస్ట్ రూపకల్పనపై అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ తో కలిసి సంబంధిత రెవెన్యూ, పంచాయతీ అధికారులతో సమావేశం నిర్వహించారు. పంచాయతీ ఓటర్ల నివేదిక రూపొందించేందుకు నియోజక వర్గం వారీగా పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనీలు అవగాహన పరిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....పార్లమెంట్ నియోజక వర్గం ఓటర్ లిస్ట్ ను తీసుకొని నియోజక వర్గం వారీగా గ్రామపంచాయతీ ఓటర్ల నివేదిక రూపొందించాలని, వార్డు వారీగా బి.ఎల్.ఓ.లతో పంచాయతీ సెక్రెటరీ లు ఓటర్ నివేదిక తయారు చేయాలని, అనంతరం ఆయా గ్రామ ఓటర్ల సంఖ్యతో వార్డుల వారీగా, ఇంటి నెంబర్లతో రూపొందించిన ఓటర్ల సంఖ్య సరిపోవాలన్నారు. మార్పులు, చేర్పులు, తదనంతరం పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డి.ఆర్.డి.ఓ. ఎన్.వసంత, ఆర్డీఓలు కొమరయ్య, వెంకన్న, ఏవో రవీందర్, మాస్టర్ ట్రైనీలు, ఎంపిడిఓలు,ఎంపీవోలు,పంచాయతీ సెక్రెటరీ లు పాల్గొన్నారు.

## వ్యాసకర్తలకు వినతి

**రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించనడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.**

mantalukathalu@gmail.com

-ఎడిటర్

## కుటుంబ బంధం అవసరం !

తిరుమల,ఆగస్ట్8 (ప్రజామంటలు):
ఆవు తనకు కట్టిన పలుపుతాడు తెంచుకొని వెళ్ళిపోవాలనుకుని అటు, ఇటు చుట్టూ తిరుగుతుంది. చివరకు తన పరిధి తాను తెలుసుకుని చతికిలపడుతుంది. మన నిస్సహాయతను మనం తెలుసుకోవాలి. అదే సమయంలో మనల్ని ఇలా ఉంచినవాడి గొప్పదనాన్ని గ్రహించాలి. ఎవరిమీదో కోపం వస్తుంది. ఎందుకో కోపం వస్తుంది. పారిపోవాలని అనిపిస్తుంది. తాళ్లతో కట్టి బంధించరెవరూ! అయినా వెళ్ళలేం. ఎందుకు, ఎవరు మనల్ని ఆపుతున్నారో తెలియదు.చూసిన ముఖాలే చూస్తూ, ఆడిన మాటలే ఆడుతూ, అదే తిండి తింటూ, నిద్రపోతూ తెల్లవారి లేచి మరో కొత్త సూర్యుడి కోసం ఎదురు చూస్తాం. ఇదే బంధం. మౌలికంగా మనిషి బతకడంలోనే బంధం ఉంది. అందం ఉంది. బంధాలు అందంగా ఉంటాయి. అవి ఇనుప గొలుసులైతేనేం, బంగారు గొలుసులైతేనేం– బంధాలు బయటకు కనిపించవు. తల్లి వెంట బిడ్డ, బిడ్డ వెంట తల్లి... ఆ బిడ్డ ఎదిగి తల్లి... అలా అందరూ కలిసి కుటుంబం. ఈ కుటుంబాలన్నీ ఈశ్వరుడివే.పరిస్థితులు అనుకూలంగా లేనప్పుడు మనసు వైరాగ్యానికి గురి అయినప్పుడు తట్టా బుట్టా సర్దుకుని ఎక్కడికైనా వెళ్ళిపోదాం అనిపిస్తుంది. కానీ, అంతలోనే ఆగిపోవాలి అనిపిస్తుంది. కనపడకుండా ఆపేదెవరని ఆలోచిస్తే– మనవాళ్లే కాదు... మనమధ్యలో ఉండే బంధమే అనిపిస్తుంది. కుటుంబ బంధం అంత బలమైనది. అందులోనే అందం, ఆనందం ఉంది.

## జీఎస్టీ కుంభకోణం..సీఐడీ దూకుడు

**- మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ తదితరులకు నోటీసులు ఇచ్చే అవకాశం**

**- ఈ దిశగా రంగం సిద్ధం చేస్తున్న అధికారులు**

హైదరాబాద్ (ప్రజామంటలు): జిఎస్టీ కుంభకోణంలో సిఐడి అధికారులు దూకుడు పెంచారు. జిఎస్‌టి కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ సిఎస్ సోమేశ్ కుమార్‌తో పాటు ఈ కేసుతో సంబంధం ఉన్న మరికొందరికి నోటీసులు ఇచ్చేందుకు సిఐడి అధికారులు సిద్ధమవుతున్నారు. కొద్ది రోజుల్లోనే వీరికి నోటీసులు అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. మొదట ఈ కేసు దర్యాప్తును హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు చేపట్టారు. కేసు తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం ఈ కేసును సిఐడికి అప్పగించింది. సిసిఎస్ నుంచి ఎఫ్ఐఆర్ ఆధారంగా కేసు నమోదు చేసిన సిఐడి అధికారులు దర్యాప్తును ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా సిఐడి అధికారులకు కీలక సమాచారం అందినట్లు తెలుస్తోంది. ఈ సమాచారం మేరకే మాజీ సిఎస్ సోమేశ్ కుమార్ సహా నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సర్వీస్ టాక్స్ అదనపు కమిషనర్ ఎస్‌వి కాశీ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ శివరామ ప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభన్ బాబు, ప్లియాంటో టెక్నాలజీస్ కంపెనీ నిర్వాహకులకు నోటీసులు అందించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

## శ్రావణ శుక్ల పంచమి విధుశేఖర భారతీ తీర్థ స్వామి జయంతి



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

శ్లో. "భారతీ కరుణా పాత్రం భారతీ పద భూషణం భారతీ
పదమారూఢం భారతీతీర్థ
మాశ్రయే"...
శ్లో. "విద్యావినయ సంపన్నం
వీతరాగం వివేకినంబీ వందే
వేదాన్త తత్త్వజ్ఞం విధుశేఖర
భారతీమ్".

అద్వైత మత స్థాపనాచార్యులైన ఆది శంకరులు తూర్పున జగన్నాథంలో "గోవర్ధన మఠం" పడమర ద్వారకలో "శారదామఠం", ఉత్తరాన కేదారంలో జ్యోతిర్మఠం ", దక్షిణాన శృంగేరి యందు" శృంగగిరి మఠం "స్థాపించారు. దుష్టా చారాలను నశింప చేసేందుకే కైలాస నాథుడే ఆది శంకరుని రూపంలో అవతరించారని "శివన్యాసం" స్పష్టపరుస్తున్నది. ఆదిశంకరులు స్థాపించిన శృంగగిరి మఠానికి 1989 నుండి తంగిరాల సీతారామ ఆంజనేయులు 36 వ పీఠాధిపతి భారతీ తీర్థ స్వామి, అయన ఉత్తరాధికారిగా కుప్ప వేంకటేశ్వర ప్రసాద శర్మ "విధుశేఖర భారతీ తీర్థ స్వామి" గా 23 వ జనవరి 2015 న నియమితులయ్యారు.
శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ స్వామీజీ శ్రావణ శుక్ల పంచమి నాగ పంచమి రోజు, జూలై 24, 1993 న ఆంధ్ర ప్రదేశ్ లోని తిరుపతిలో కౌండిన్య గోత్రానికి చెందిన కుప్ప శివ సుబ్రహ్మణ్య అవధాని, శ్రీమతి సీత నాగలక్ష్మి దంపతులకు వేంకటేశ్వర ప్రసాద శర్మగా జన్మించారు. ప్రసాద శర్మ కుటుంబీకులు ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లా అనంతవరంకు చెందినవారు.

ప్రసాద శర్మ పుట్టేనాటికి.. తండ్రి తిరుపతిలోని గోవిందరాజ స్వామి ఆలయంలో వేద పారాయణ దారుగా పని చేస్తున్నారు. శనివారం పూట అందునా శ్రీగోవింద రాజస్వామి జన్మ నక్షత్రమైన ఉత్తరా నక్షత్రంలో పుట్టడం వల్ల కుమారుడికి వేంకటేశ్వర ప్రసాద శర్మగా నామకరణం చేశారు. ప్రసాద శర్మ విద్యాభ్యాసం... ఎల్‌కేజీ నుంచి రెండో తరగతి వరకు సికింద్రాబాద్ సైనిక్‌పురి లోని భవాన్స్ శ్రీరామకృష్ణ విద్యాలయలో చదివారు. చిన్నతనంలోనే ప్రసాద శర్మను సాధారణ విద్యనుంచి వేద విద్యకు మళ్లించారు. తాతగారు కుప్పారామగోపాల వాజపేయ యాజి దగ్గర కృష్ణ యజుర్వేదం అధ్యయనం చేయించారు. అలా ప్రసాద శర్మ తొలిగురువు తాతగారే అయ్యారు. వేగవంతమైన పురోగతిని చూపుతూ, శ్రీ ప్రసాద శర్మ తన తండ్రి కింద కృష్ణ యజుర్ వేద క్రమం వరకు తన చదువును కొనసాగించారు. గురువెంత గొప్పవాడైనా శిష్యుడిలో గురుబోధన అకళింపు చేసుకునే శక్తిసామర్థ్యాలు కూడా పుష్కలంగా ఉండాలి. ఆ సామర్థ్యం శర్మలో ఉంది కాబట్టే తొమ్మిదేళ్లలో కృష్ణయజుర్వేదం పూర్తి చేశారు.

2006 నుండి, తన 13 సంవత్సరాల వయస్సులో, శ్రీ ప్రసాద శర్మ తన తండ్రి మరియు తాతతో కలిసి శృంగేరి శారద పీఠంలో ధార్మిక కార్యక్రమాలలో పాల్గొనడం ప్రారంభించారు. తన మొదటి సందర్శన సమయంలో, ప్రస్తుత జగద్గురువు, శ్రీ శ్రీ భారతీ తీర్థ మహా స్వామిజీ దర్శనం ఆయన పై తీవ్ర ప్రభావం చూపింది. ఆయన 2008 లో మళ్లీ శృంగేరిని సందర్శించారు. 2009 ప్రారంభంలో తన తదుపరి సందర్శన సమయంలో, పీఠాధితుల కింద శాస్త్రాలను అధ్యయనం చేయాలనే తన కోరికను జగద్గురువుకు వ్యక్తం చేశారు. ఆ యువకుడి నిజాయితీని చూసి, తెలివి తేటలతో ఆకట్టుకున్న జగద్గురువు ఆయనను ఆశీర్వదించారు. శ్రీ ప్రసాద శర్మ జూన్ 2009 లో జగద్గురు ఆశ్రయం పొందారు.

ప్రసాద శర్మ గురుభక్తి, వినయం, తెలివి తేటలు, అధ్యయనాలకు అంకితభావంతో చేస్తున్న తీరును గమనించిన జగద్గురువు సంతోషించి, తామే వ్యక్తిగతంగా శాస్త్రాలు నేర్పించాలని నిర్ణయించు కున్నారు. జగద్గురువులు 2011 లో తర్క శాస్త్రాన్ని బోధించడం ప్రారంభించారు. శ్రీ ప్రసాద శర్మ బోధనలను త్వరగా గ్రహించారు. పాఠాలు తీవ్ర వేగంతో కదిలాయి. 2012-13లో విజయవంతమైన యాత్రలో కూడా, జగద్గురువు ఒక్క రోజు కూడా తప్పకుండా బోధించడం కొనసాగించారు. జగద్గురు త్వరలో ఆయన్ను గొప్ప తర్క పండితులుగా మార్చారు.

ఆయన తమ స్వంత అభ్యాసాన్ని కొనసాగిస్తూనే, వేదాలు, సంస్కృత సాహిత్యం, తర్క శాస్త్రాన్ని ఇతర విద్యార్థులకు బోధించడం ప్రారంభించారు. తరువాత జగద్గురువుల క్రింద వేదాంతంలో చదువును ప్రారంభించారు. ఐదున్నర సంవత్సరాల కఠినమైన అధ్యయనం (2009-15) ద్వారా జగద్గురువుల ప్రత్యక్ష శిక్షణలో, శ్రీ ప్రసాద శర్మ వేద సంప్రదాయంలో నిమగ్నమై విద్యార్థిగా, పండితులుగా, ఉపాధ్యాయులుగా, భక్తులుగా అనేక విధాలుగా వికసించారు. అభ్యాసంలోనే అభ్యర్థి అసలు తత్వం తెలుస్తుందన్నట్టు శర్మ చదువు సంధ్యల్లో చూపించే శ్రద్ధాసక్తులను గమనించారు పీఠాధిపతులు. ముఖ్యంగా భారతీతీర్థ తన తదరంతర వారసుడి కోసం వెతుకుతున్నప్పుడు వేదాంత శాస్త్రం అధ్యయనం చేస్తున్న శర్మలో ఆ లక్షణాలన్నీ పుష్కలంగా కనిపించాయి. పీఠానికి ఉత్తరాధికారిగా శర్మను ప్రకటించాలన్న నిర్ణయం జరిగింది.

కుప్పా వేంకటేశ్వర శర్మను శృంగేరి పీఠం ఉత్తరాధికారిగా నియమిస్తున్నారన్న విషయం ఎవ్వరూ ఊహించని విధంగా తెలిసింది. శృంగేరి పీఠం వైదిక విద్యాపీఠం. ఇక్కడ వైదిక విద్యలన్నీ సంస్కృత మాధ్యమంగానే ఉంటాయి. తెలుగు, తమిళ. కన్నడ అన్న తేడా ఉండదు.



ఇది పూర్తిగా పండిత పీఠం. ఎవరు తమ విద్యాభ్యసంలో అనితరసాధ్యమైన ప్రతిభా పాటవాలు చూపుతారో వారినే ఆ వరం వరిస్తుంది.

36వ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామి పట్టాభిషిక్తులై 25 సంవత్సరాలు గడిచిన సందర్భంగా పట్టాభిషేక రజతోత్సవాలు నిర్వహించారు. రజతోత్సవానికి శర్మ తల్లిదండ్రులు, తాతగారు, నాయనమ్మ అంతా కలిసి వెళ్లారు. అనూహ్యంగా...అమ్మవారి ఆజ్ఞగా మీ అబ్బాయిని ఉత్తరాధికారిగా నియమి స్తున్నాము... మీకు సమ్మతమేనా? అంటూ జగద్గురువు అడుగుతుంటే ఏం మాట్లాడాలో తండ్రికి అర్థం కాలేదు. తమరి ఆజ్ఞ శిరోధార్యం అంటూ శర్మ తండ్రి తలూపగలిగారు. ఆ రోజు రాత్రి అందరి సమక్షంలో శర్మ పేరును ఉత్తరాధికారిగా ప్రకటించారు మహాస్వామి. పీఠం ఉత్తరాధికారిగా శర్మను 2015 ఫిబ్రవరి 22, 23వ తేదీల్లో వైదిక కార్యక్రమాలతో ప్రకటించారు. అలా జగద్గురువు సమక్షంలో శర్మ శృంగేరీ పీఠం ఉత్తరాధికారిగా వైదిక సంస్కారాల నడుమ అధికారికంగా నియమితులయ్యారు.

వందల ఏళ్ల సంవత్సరాల చరిత్ర కలిగిన పీఠానికి ప్రస్తుత పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామి తరవాత వరుసగా రెండవ తెలుగు వారిగా ఉత్తధికారిగా శ్రీశ్రీశ్రీ విధుశేఖర తీర్థ స్వామి బాధ్యతలు స్వీకరించడం తెలుగువారు చేసుకున్న అదృష్టం. ఆది శంకరుల నిండు దివ్యాశీస్సులతో, భారతీ తీర్థస్వామి మార్గదర్శకత్వంలో, విధుశేఖర తీర్థ స్వామి ద్వారా మన దేశ ఘన వారసత్వాన్ని, సాంస్కృతిక విలువలు కొనసాగించబడి, ప్రాచీన సంస్కృతీ సాంప్రదాయాలు పరి రక్షించ బడాలని ఆది శంకర భగవత్పాదులను వేడుకుందాం.

## అణుశక్తి విస్ఫోటనాలు అమానవీయ మారణహోమాలు !

(09 ఆగష్టు "నాగసాకి దినం")

నేటికి 79 ఏండ్ల క్రితం జపాన్‌కు చెందిన హిరోషిమా, నాగసాకి పట్టణాలపై ప్రపంచ చరిత్రలోనే తొలి సారి జరిగిన అణుబాంబుల విధ్వంసాగ్నిలో లక్షల మంది పౌరుల ప్రాణాలతో పాటు అపార ఆస్తి నష్టం కూడా జరిగిన మహావిషాదకర ఘటనగా ప్రపంచ చరిత్రలో రక్తాక్షరాలతో లిఖించబడింది. 06 ఆగష్టు 1945న హిరోషిమా నగరంపై 'లిటిల్ బాయ్' అనే బాంబు, 09 ఆగష్టు 1945న నాగసాకి నగరంపై 'ఫ్యాట్ మ్యాన్' అనే బాంబు విస్ఫోటనాల్లో అపార ఆస్తి ప్రాణ నష్టాలు జరిగిన తర్వాత 14 ఆగష్టు 1945న జపాన్ లొంగిపోవడంతో రెండవ ప్రపంచ యుద్ధం ఆగి పోయింది. హిరోషిమాపై యురేనియం అణు విస్ఫోటనంలో దాదాపు 1.66 లక్షలు మరణించగా, నాగసాకిపై ఫ్లుటోనియం అణు బాంబు విధ్వంసంలో 80,000ల వరకు మరణించడం తీవ్ర దిగ్భ్రాంతిలో ముంచిన తీరని విషాదకర ఘటనలుగా నిలిచి పోయాయి. ఈ రెండు బాంబు విస్ఫోటనాల్లో దాదాపు 2.46 లక్షల మంది పౌరులు చనిపోవడం, లక్షలు దీర్ఘకాలం పాటు అనారోగ్యాల పాలుకావడం అత్యంత విచారకరం.

**అణు శక్తి మిగిల్చిన శవాల దిబ్బలు:**

దక్షిణ జపాన్‌లోని ప్రధాన ఓడరేవుగా పేరుగాంచిన నాగసాకి నగరం మందుగుండు సామాగ్రి, నావలు, మిలటరీ ఉపకరణాలు, ఇతర యుద్ధ సామాగ్రిని తయారు చేసే పారిశ్రామిక కేంద్రంగా గుర్తింపు పొందింది. నాగసాకి నగర జనాభాలో 90 శాతం జనులు పరిశ్రమల్లో పని చేసే శ్రామిక వర్గాలకు చెందిన వారుగా గుర్తించాలి. 2.63 లక్షల జనాభా కలిగిన నాగసాకి నగరంలో బాంబు పేలిన ఫలితంగా కనీసం 80,000 మంది శవాల దిబ్బలుగా ప్రాణాలు కోల్పోగా, ఇతరులు తీవ్రంగా గాయపడ్డారు. కేవలం 10 శాతం జనాభా మాత్రమే బాంబు ప్రభావానికి దూరంగా ఉండి ప్రాణాలు కాపాడుకోవడం జరిగింది. అణు విస్ఫోటనం తర్వాత ఏర్పడిన రేడియేషన్, విషవాయువుల ప్రభావంతో హిరోషిమా/నాగసాకి నగరాల జపనీయులు దీర్ఘకాలం పాటు తీవ్ర మానసిక వేదనలు, వర్ణనాతీత బాధలను అనుభవించారు. ఈ అణు దుర్ఘటనలు కళ్ళ ముందు జరిగిన ఘోర మారణహోమంగా అభివర్ణించబడినవి.

అణు బాంబుల విస్ఫోటనంతో క్షణాల్లో ప్రాణ ఆస్తి నష్టాలతో పాటు దీర్ఘకాలం పాటు విషవాయువులు, వికిరణాల ప్రభావంతో జీవించడం ఓ దుర్భర అనుభవం. అపార అణుశక్తిని విధ్వంసానికి వాడకుండా మానవాళి శాంతి సంక్షేమాలకు వినియోగించాలనే ప్రచారాలను పెంచాల్సి ఉంది. అణు బాంబుల వినియోగానికి నిషేధం విధించాలని, ప్రయోగించిన దేశాన్ని ప్రపంచ దేశాలు బహిష్కరించాలని ఉద్యమిద్దాం, విశ్వ శాంతి కపోతాన్ని స్వేచ్ఛగా ఎగరనిద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

## జిఎస్టీపై తలబిరుసు సమాధానం !

జిఎస్టీ ద్వారా జీవితాలు అతలాకుతలం అవుతున్నా..మోడీ ప్రభుత్వం కించిత్ కూడా పాశ్చాత్తాపం చెందడం లేదు. స్వయంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, బెంగాల్ సిఎం మమతా బెనర్జీ ప్రస్తావించిన తరవాత పార్లమెంటులో పలువురు సభ్యులు దీనిని ప్రస్తావించారు. అయితే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పిన సమాధానం చూస్తే షాక్ కావాల్సిందే. ఆమె సమాధానం తలబిరుసుతో ఉన్నట్లుగా ఉంది. జీవిత, ఆరోగ్య బీమాపాలసీ ప్రీమియంలపై జీఎస్టీని రద్దు చేయాలంటూ డిమాండ్లు ఊపందుకున్న వేళ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించిన తీరు చూశాక..మోడీ ప్రభుత్వం ప్రజల సమస్యలను ప్రస్తావించడమే తప్పన్న రీతిలో ఉన్నట్లుగా అర్థం చేసుకోవాలి. ప్రజల నుంచి వచ్చిన సమస్యలపై చర్చించేది లేదన్న ట్లుగా మోడీ బృందం తీరు ఉంది. జిఎస్టీ అంశంపై కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆమెకు తొలుత లేఖ రాయగా.. తాజాగా ఇండియా కూటమి సభ్యులు లోక్‌సభ వేదికగా బీమాపై జీఎస్టీ తొలగించాలంటూ డిమాండ్ చేశారు. ఈ క్రమంలో లోక్‌సభలో ఆమె మాట్లాడారు. జీఎస్టీ విధానం అమల్లోకి రాకముందు కూడా బీమా ప్రీమియంలపై పన్ను వసూలు అయ్యేదని నిర్మలా సీతారామన్ గుర్తు చేశారు. ఇదేమీ కొత్త విషయం కాదని, అన్ని రాష్ట్రాల్లో ఇది అమలైందని పేర్కొన్నారు. జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చాకా అదే విధానం కొనసాగిందన్నారు. ఇలా వసూలైన జీఎస్టీలో 75 శాతం రాష్ట్రాలకే వెళుతోందని పేర్కొన్నారు. ఇక్కడ ఆందోళన చేస్తున్న వారు ఎప్పుడైనా తమ రాష్ట్రాల్లో దీనిపై చర్చించారా అని ఎదురు ప్రశ్నించారు. ఒకరు లేవనెత్తిన అంశంపై ఏకంగా 200 మంది ఎంపీలు పార్లమెంట్ వేదికగా అదే పల్లవి అందుకున్నారని ఎద్దేవా చేశారు. అంటే గడ్కరీ లేవనెత్తిన అంశంపై అంటూ...ఎకసక్కెంగా మాట్లాడారు. అంతేగాకుండా లోక్‌సభలో నిర్మలా సీతరామన్ లాగా సమాధానం చెబితే...ప్రజలు మెచ్చరని గుర్తించాలి. పార్లమెంటులో బిజెపి, ఎన్‌డిఎ కూటమి సభ్యులు కూడా ఆమెకు మద్దతుగా చప్పట్లు కొట్టడం మరింత దారుణంగా చూడాలి. నిజంగా ఈ అంశంపై విపక్షాలు గట్టిగా నిలబడి కొట్లాడాల్సిందే. జిఎస్టీ వల్ల జరుగుతున్న నష్టాలను, అనర్థాలను చర్చించాల్సిందే. కానీ విపక్షాలు కూడా పెద్దగా పట్టించుకోలేదు. మొత్తంగా మోడీ తాను తెచ్చిన జిఎస్టీకి మూడే కొమ్ములు అన్న చందంగా తలబిరుసుగా,నిరంకుశంగా ముందుకు సాగుతున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తే ..అది ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి లోక్‌సభలో కొట్లాడుతున్నాయన్న భావనలో మోడీ బృందం ఉంది. ఈ అంశం అధికార బిజెపికి, ఇండియా కూటమికి మధ్య ఉన్న సమస్య కాదని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గుర్తించటనట్లుగా లేదు. ఇది కోట్లాదిమంది భారతీయులు ఎదుర్కొంటున్న సమస్య. గత పదేళ్ళుగా మోడీ ఏ అంశంపైనా చర్చించడం లేదు. పక్కనున్న బంగ్లాలో రిజర్వేషన్ల చిచ్చు.. ఆ దేశ ప్రధానిని పారిపోయేలా చేసింది. ఇలాంటి సమయంలో కూడా ఇక్కడ సమస్యల ను ప్రస్తావిస్తే చర్చ చేయకుండా పొగరుగా సమాధానం ఇవ్వడం సరికాదు. నిజంగా జిఎస్టీ కావచ్చు.. మరేదైనా సమస్య కావచ్చు...మోడీ ఈ మధ్య మాట్లాడడం లేదు. దేశంలో ఎంతగా ఆందోళన వ్యక్తం అవుతున్నా పట్టించుకోవడం లేదు. మోడీ అధికారంలోకి రాకముందు మన్మోహన్ సింగ్‌ను మౌనముని అంటూ పలు సందర్భాల్లో విమర్శించారు. ఇప్పుడు అదే మోడీ మౌనిగా మారారు. తాను చేయదల్చు కున్నది చేస్తున్నారు. చెప్పదల్చుకున్నదే మాట్లాడుతున్నారు. పార్లమెంట్ జరుగుతున్నా హాజరు కావడం లేదు. ప్రజల సమస్యలు ప్రస్తావనకు వచ్చినా పట్టించుకోవడం లేదు. మన్మోహన్‌ను నిందించిన మోడీ తాను చేస్తున్నదేమిటో గుర్తించడం లేదు. వైఫల్యాలను బీజేపీ అంగీకరించ వలసిన సమయం ఇక ఆసన్నమైంది. పార్లమెంటులో మాట్లాడరాదనే మౌనవ్రతాన్ని ప్రధాని మోదీ చేపట్టారని గతంలో అనేకమార్లు విపక్షాలు విమర్శించాయి. నితిన్ గడ్కరీ బిజెపిలోనూ, మంత్రివర్గంలోనూ ఎంతో సీనియర్ నేత. బిజెపి అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. అలాంటి కేంద్రమంత్రి ప్రస్తావించిన జిఎస్టీ అంశాన్ని చర్చించాల్సిన అసవరం ఉంది. విపక్షాలు కూడా గాలివాటంగా జిఎస్టీ ఎత్తేయాలని కోరడం లేదు. బీమాపైనా, చేనేతలపైనా జిఎస్టీ ఎత్తేయాలని కోరుతున్నారు. తాజాగా చేనేతపై జిఎస్టీ ఎత్తేసేందుకు కేంద్రంతో మాట్లాడుతానని ఎపి సిఎం చంద్రబాబు కూడా హామీ ఇచ్చారు. అంటే పన్నులు కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించే ఆయన ఈ మాట అన్నారని భావించాలి. నిజానికి పార్లమెంటులో చర్చలో పాల్గొని ప్రస్తావించే ప్రతి ఒక్కరి ప్రసంగంలోని విషయాలను సానుకూలంగా తీసుకోవాలి. వాటికి సానుకూల వైఖరితోనే సమాధానం చెప్పాలి. ప్రజలకు భరోసా కల్పించాలి.కానీ మోడీకి అలాంటి ఉద్దేశ్యం లేదని మరోమారు స్పష్టమయ్యింది. ప్రజలు నేరుగా పార్లమెంటుకు వచ్చి ప్రశ్నలు అడగరు. ఎవరో ఒక ఎంపి ద్వారా ప్రశ్నలు అడుగుతారు. పత్రికల ద్వారా సమాచారం చేరవేస్తారు. గ్రామస్థాయి నుంచి పట్టణస్థాయి వరకు వివిధ వేదికల ద్వారా చర్చకు పెడతారు. కానీ నిర్మలా సీతారామన్ దీనిపై ఆలోచిద్దామని చెప్పకుండా పెడసరంగా..ఇది ఇలాగే ఉంటుందని సమాధానం చెప్పడం దారుణం కాక మరోటి కాదు. నిజానికి ప్రజలు ఇలాంటి సమాధానం కోరుకోవడం లేదు. జిఎస్టీ వడ్డింపులు తగ్గించబోమని చెప్పడానికి కారణాలు ఏమిటో చెప్పాలి. ఎందుకు తగ్గించరో చెప్పాలని కోరుకుంటున్నారు. ఇలాంటి సమాధానాల ద్వారా దేశానికి ఎలాంటి సందేశం ఇవ్వబోతున్నారో ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సమాధానం తేలిపోయిన తరవాత జనానికి మరోమారు మోడీపై విశ్వాసం పోవడం ఖాయం. అడ్డూ అదుపు లేకుండా సాగుతున్న జిఎస్టీ వడ్డింపులపై కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుందని ఎవరైనా ఆశిస్తారు. కానీ ఎలాంటి జవాబుదారీ వహించక పోవడం దారుణం కాక మరోటి కాదు. ప్రజలను పట్టిపీడిస్తున్న పన్నులు వ్యవస్థను సంస్కరించాల్సిందే. తుమ్మినా దగ్గినా జిఎస్టీ అంటే ప్రజలు బతికేదెలా అని ఆలోచించాలి. దీనిపై ఎసి గదుల్లో కొందరు చర్చించకుండా గ్రామాలకు వచ్చి చర్చించాలి. పలు వేదికల ద్వారా చర్చ చేయాలి. అప్పుడే అసలు సంగతులు బయటకు వస్తాయి..

# హుజూరాబాద్ చేనేత పరిశ్రమను సందర్శించిన విజ్ఞాన్ విద్యార్థులు

హుజూరాబాద్ ఆగస్టు 08 (ప్రజామంటలు):
హుజూరాబాద్ పట్టణంలోని స్థానిక విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాల విద్యార్థులు గురువారం రోజున ఫీల్డ్ ట్రిప్స్ లో భాగంగా పట్టణంలోని చేనేత సంఘాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు చేనేత సంఘంలో పనిచేస్తున్న వారితో ముచ్చటించారు. పరిశ్రమలో పనిచేస్తున్న చాలామంది కార్మికులు తాము రోజంతా పనిచేస్తే 100 రూపాయలు వస్తాయని కుటుంబ పరిస్థితుల వల్ల మహిళలమైన మేము కూడా పనిచేస్తున్నామని తెలిపారు. అలాగే నేత కార్మికులు మాట్లాడుతూ రోజంతా పనిచేసిన గిట్టుబాటు కావడం లేదని తెలిపారు. విద్యార్థులు పరిశ్రమలో పనిచేస్తున్న వారి యొక్క సాధక బాధకాలు తెలుసుకొని ఇలాంటి ఫీల్డ్ వర్క్ తమకు ఎంతో ఉపయోగపడుతుందని, బట్టలు నేయడంలో అడ్డ దారాలు, నిలువు దారాలు ఎలా అల్లుకుంటున్నాయో తెలుసుకున్నారు. అలాగే రాట్నం చుట్టే మహిళతో కూడా ముచ్చటించారు. ఆ తర్వాత రంగులు అద్దకం విభాగంలోకి వెళ్లి దారాలకు వివిధ రంగులు ఎలా వేస్తున్నారో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ మాట్లాడుతూ తమ పిల్లలకు 10 రోజులు చెప్పిన చేనేత పరిశ్రమపై రానీ అవగాహన ఒక్క సందర్శనతో వచ్చిందని పిల్లలు ప్రాక్టికల్ గా చూసి నేర్చుకున్నప్పుడే ఎక్కువ జ్ఞానం లభిస్తుందని ఇలాంటి ఫీల్డ్ ట్రిప్స్ ప్రతి సంవత్సరం పాఠశాల విద్యార్థులతో చేపిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా చేనేత సంఘం ప్రెసిడెంట్ వెలిగేటి ఉపేందర్ నీ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్, చేనేత సంఘం మేనేజర్ వైకుంఠం, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.







# స్వచ్ఛదనము - పచ్చదనము ప్రత్యేక కార్యక్రమము

గొల్లపల్లి ఆగస్ట్ 08 (ప్రజామంటలు):
గొల్లపల్లి మండల లోని రాఘవపట్నం లోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్ అటెండెన్స్ స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించి పిల్లలకు కోడిగుడ్లు అందుతున్నాయా లేదా పిల్లలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ.... గ్రామములో షెడ్యూలు ప్రకారము కార్యక్రమములు నిర్వహిస్తున్నారు లేదా అని పరిశిలించారు అదే విధంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పచ్చదనం స్వచదనము కార్యక్రమము నిర్వహించిచు వలన కలుగు లాభాల గురించి, పాఠశాల పిల్లలు వారి కుటుంబము మరియు పరిసరాలు పరిశుభ్రంగా ఉండునట్లు చూడవలసినడిగా పరిసరాలు స్వచ్చంగా మరియు పచ్చగా ఉన్నట్లయితే సీజనల్ వ్యాధుల భారిన పడకుండా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ, రాము రెడ్డి,ఎంపీ వో సురేష్ రెడ్డి, వైద్యాధికారి సురేష్, పంచాయితీ కార్యదర్శి, ఏ.ఎన్.ఎం. ఆశ కార్యకర్తలు, అంగన్ వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.








## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో మొక్కలు నాటిన గవర్నమెంట్ ఆఫీసర్లు, కాంగ్రెస్ నాయకులు

ఎల్కతుర్తి ఆగస్ట్ 08 (ప్రజామంటలు):
ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలో మొక్కలు నాటిన కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు, గవర్నమెంట్ ఆఫీసర్లు ఎం.పి.డి.ఓ విజయ్ కుమార్, మండల పరిషత్ ఆఫీసర్ విమల గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాజేష్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు సాతూరి వెంకన్న, ఠాగూర్ రాంసింగ్ కడారి రాజేందర్, హై స్కూల్ టీచర్స్, ఏఎన్ఎం ఆశా వర్కర్స్, స్కూల్ పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# చర్చలకు రండి పరిష్కరిస్తాం

### చీఫ్ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్







జగిత్యాల ఆగస్ట్ 08 (ప్రజామంటలు):
గత ఆరు రోజులుగా జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇండ్ల స్థలాల సాధన కోసం జర్నలిస్టులు దీక్షలు కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ చీఫ్ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం జర్నలిస్టుల దీక్ష శిబిరానికి విచ్చేసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యను పరిష్కరించడానికి తన వంతు తప్పక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి స్వదేశానికి వచ్చిన తర్వాత జిల్లా కలెక్టర్ తో చర్చిస్తానని జర్నలిస్టుల బృందం ఈనెల 16వ తేదీన కలెక్టర్ దగ్గరికి విచ్చేసినట్లయితే జర్నలిస్టుల సమస్య పరిష్కారానికి ఒక మార్గం సుగమమం అవుతుందని తెలిపారు. ఇప్పటికే ఆరు రోజులుగా జర్నలిస్టులు దీక్షలు కొనసాగిస్తున్నారని దీక్షలో పాల్గొన్న వ్యక్తులకు ఎన్ని ఇబ్బందులు ఉంటాయో తమ ప్రత్యక్షంగా తెలుసునని తనపై విశ్వాసం ఉంచి జర్నలిస్టులు దీక్షను విరమించాలని ఆయన కోరారు. జర్నలిస్టుల సమస్యను ఎవరు కూడా రాజకీయం చేయరాదని ప్రతి ఒక్కరూ సానుభూతితో వ్యవహరించాలని ఆయన కోరారు. అడ్లూరు తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి ,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కొత్త మోహన్, బండ శంకర్, సారంగాపూర్ మండల కాంగ్రెస్ రామచంద్ర రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు తాటిపర్తి శోభారాణి, కౌన్సిలర్ దుర్గయ్య, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్ తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలపై అవగాహన సదస్సు

### ముఖ్యఅతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్





ఎల్కతుర్తి ఆగస్ట్ 08 (ప్రజామంటలు):
ఎల్కతుర్తి మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలపై అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా హాజరైన రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. సమావేశంలో పాల్గొన్న ఆర్డీవో వెంకటేష్ మండల స్పెషల్ ఆఫీసర్, మండల వివిధ విభాగాల అధికారులు, రైతులు వ్యవసాయ అనుబంధ రంగాల్లో సంప్రదాయ పంటలకు భిన్నమైన పంటలు, పాడి పశువుల పెంపకం తదితర అంశాల పై రైతులకు అధికారుల అవగాహన. ఇప్పటికే వ్యవసాయాధారిత అంశాలపై ప్రభుత్వ పథకాలతో లబ్ధి పొందాలని ఆర్థిక వృద్ధి సాధించిన రైతులతో వారి అనుభవాలను సమావేశంలో ఇతర రైతులకు వివరణ. ప్రతి రైతు ఆర్థిక వృద్ధి సాధించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జగత్ సింగ్ ఎండిఓ విజయ్ కుమార్, అగ్రికల్చర్ ఏడి దామోదర్ రెడ్డి, ఏఈ రాజకుమార్, ఏఈఓ కళ్యాణి, మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, బొమ్మనపల్లి అశోక్ రెడ్డి సూకినే సంతాజి, గోలి రాజేశ్వరరావు, లోకిని సూరయ్య, గొర్రె మహేందర్, పాక రమేష్, డాక్టర్ గూడెల్లి నవీన్, శ్రీకాంత్, స్వామి, మహిళా సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా స్థాయి అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం

జగిత్యాల ఆగస్ట్ 08 (ప్రజామంటలు):
స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ పి. రాంబాబు కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్లో స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా జిల్లాలోని ప్రతి ఒక్క అధికారి ఎవరెవరికి ఇచ్చిన విధులను బాధ్యతగా తీసుకొని పనులు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అనంతరం పట్టణంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లోని అడిషనల్ ఎస్పీ , భీమ్ నాయక్, ఆర్డీవో,మధుసూదన్, పట్టణ సిఐ, తహసిల్దార్ లతో కలిసి పరిశీలించారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమములో ఏవో హనుమంతరావు, డిఆర్ డిఏ, డిపిఓ రఘువరన్, అడిషనల్ ఎస్పీ భీమ్ నాయక్, ఆర్డిఓ, మధుసూదన్, డిపిఓ కోరుట్ల, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తాగునీటి సదుపాయం పనులు ప్రారంభించిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బైరి రాణి

వేలేర్ ఆగస్ట్ 08 (ప్రజామంటలు):
వేలేరు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం గౌడిశెట్టి రాజన్న ఆధ్వర్యంలో నీటి సౌకర్యాల కోసం గ్రాంట్: డి.ఎం.ఎఫ్.టి. 2024 (అమ్మ ఆదర్శ పాఠశాల), ఎస్టిమేట్ కాస్ట్: 1.70 లక్షలు రూపాయల నిధులతో పనులు ప్రారంభించిన పాఠశాల కమిటీ చైర్మన్ బైరి రాణి శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో పిఆర్ ఏఈ రూప, సి.సి. అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్, మేస్త్రి భాస్కర్ పాల్గొన్నారు.




# దేశంలో అస్థిర రాజకీయ పరిస్థితుల్లోనే కమ్యూనిస్టు పార్టీ పెరుగుదల

### సిపిఐ రాష్ట్ర నాయకులు తక్కెళ్ళ పల్లి శ్రీనివాసరావు



జనగామ ఆగస్ట్ 08 (ప్రజామంటలు):
దేశంలో బూర్జువ పార్టీలు అవలంబిస్తున్న అస్థిర రాజకీయ పరిస్థితుల్లో కమ్యూనిస్టు పార్టీలు పెరుగుదలకు మంచి అవకాశాలు ఉన్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు అన్నారు. జనగామలో సిపిఐ పార్టీ జనగామ జిల్లా నిర్మాణ విస్తృత సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీనివాసరావు మాట్లాడుతూ%ా%. దేశంలో బూర్జువ పార్టీలు దేశ సంపద ప్రజల ఆస్తిని దోచుకుని, ఉన్న ఆస్తిని తనకు అనుకూల సంపన్న శతకోటీశ్వరులైన కార్పొరేషన్ శక్తులకు బ్యాంకుల్లో బాకీ పడ్డ సుమారు 20 లక్షల కోట్ల రూపాయల పైగా మాఫీ చేశారన్నారు. సంపద సృష్టికర్తలు కార్మికుల, రైతుల వ్యతిరేకంగా పార్లమెంట్‌లో, నోట్లు ఇచ్చి సీట్లు కొన్న శతకోటీశ్వర్ల సభలో బిల్లు పాస్ చేయించుకుని తమ నిజస్వరూపాన్ని బయటపెట్టిన బిజెపి నేతలను, ఈసారి జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్నికల్లో తగిన విధంగా బుద్ధి చెప్పినా ఇప్పటికీ మోడీ తన శ్రమజీవుల రైతు వ్యతిరేక విధానాలను మానుకోకపోవడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మోడీ బిజెపి, దేశంలో ఆంధ్రప్రదేశ్ చంద్రబాబు, బీహార్ నితీష్ కుమార్ అనే రెండు కర్రలపై ఆధారపడి పాలన సాగిస్తున్నారంటే, వారికి మాత్రమే ఈ దేశ బడ్జెట్‌లో వేల కోట్ల రూపాయలు కేటాయించి, విభజన సందర్భంగా తెలంగాణకి ఇచ్చిన హామీలను పట్టించుకోకపోవడం చూస్తుంటే ఎలాంటి పక్షపాత వైఖరి మోడీ అనుసరిస్తున్నారో దేశ ప్రజలు గమనిస్తున్నారు అన్నారు. మోడీ తప్పుడు విధానాల వల్ల దిశంలో కేంద్ర రాష్ట్ర సంబంధాలు దెబ్బతిని, అనేక సమస్యలకు దారి తీసే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ నియంతృత్వ రాచరిక పాలనకు ఎన్నికల్లో ప్రజలు చరమగీతం పాడిన బీఆర్ఎస్ నాయకుల్లో ఏమాత్రం ఆత్మ విమర్శ లేకపోవడం, ప్రజలు ఎన్నుకున్న ప్రజా పాలనపై విమర్శలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న విధానాన్ని ప్రజలు గమనిస్తున్నారని, నేటి కైనా బిఆర్ఎస్ తెలుసుకుంటే చాలా మంచిదని సలహా ఇచ్చారు. ఇలాంటి పరిస్థితుల్లో శ్రామికజన రైతు కూలీల పక్షం నిలబడి పోరాటాలు చేస్తున్న కమ్యూనిస్టులకు రాబోయే రోజుల్లో మంచి మంచి అవకాశాలు ఉన్నాయని పార్టీ నాయకులు కార్యకర్తలు గుర్తించి గ్రామాలకు వెళ్లి ప్రజల్లో మమేకమై వారి ఖర్చు సుఖాల్లో భాగం పంచుకుంటూ వారిని చైతన్యపరిచి పోరాటాలకు తీసుకురావడం ద్వారా కమ్యూనిస్టు పార్టీలు బాగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ సమావేశంలో జనగామ జిల్లాలో పార్టీ పెరుగుదలకు ఉన్న ఆటంకాలు అవకాశాల గురించి జిల్లా కార్యదర్శి మాజీ శాసన సభ్యులు రాజారెడ్డి నివేదికను ప్రవేశపెట్టారు. పేద ప్రజల నుంచి నిధులను సేకరించి విప్లవోద్యమానికి ఖర్చు పెట్టాలని, పార్టీలు సభ్యత్వాన్ని బాగా పెంచాలని, ప్రజల సమస్యలు అన్ని తీసుకొని, పోరాటంలోకి ప్రజల్ని భారీ సంఖ్యలో సమీకరించడం ద్వారానే కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి చెందుతుందని రాజారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి, పాతూరి సుగుణమ్మ,ఆది సాయన్న, ఆకుల శ్రీనివాస్, మంగళంపల్లి జనార్ధన్, సోప్పరి సోమయ్య, రావుల సదానందం, జువారి రమేష్, పాతూరి ప్రశాంత్, జీడి ఎల్లయ్య, పైసా రాములు, భువనగిరి కుమ్మర స్వామి, నీల కనకయ్య, సముద్రాల రాజు, బంటు పాండు తో పాటు కౌన్సిల్ లోకి వ కొత్తగా ఎండి యూనస్, సిపిఐ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్, మోటే శ్రీశైలం, గుగులోత్ సఖి, పండుగ నిర్మల తీసుకున్నారు.

# జనగామ పోలీస్ స్టేషన్‌లో న్యాయవాద దంపతులపై జరిగిన దాడి నిరసనగా రెండు రోజులు దీక్షలు -కోర్టు విధుల బహిష్కరణ




జనగామ ఆగస్ట్ 08 (ప్రజామంటలు): జనగామ పోలీస్ స్టేషన్ ఆవరణలో న్యాయవాద దంపతులపై జరిగిన దాడికి నిరసనగా జనగామ జిల్లా బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎనగందుల చంద్రరుషి పిలుపు మేరకు న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించారు. గురువారం జనగామ జిల్లా కోర్టు ప్రాంగాణంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల బార్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఈ నెల 8, 9 తేదీలలో న్యాయవాదులు గద్దల అమృతరావు, కవితలపై దాడి చేసిన పోలీస్ సి.ఐ రఘుపతిరెడ్డి, ఎస్.ఐ తిరుపతి, ఎస్.ఐ శ్వేత దాడిలో పాల్గొన్న ఇతర సిబ్బందిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసన దీక్షలను నిర్వహించారు. ఈ నేపథ్యంలో జనగామ జిల్లా బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎనగందుల చంద్రరుషి బాధిత న్యాయవాద దంపతులతో పాటు దీక్షలో వారికి మద్దతుగా కూర్చున్న తోటి న్యాయవాదులకు పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు. అనంతరం జనగామ బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎనగందుల చంద్రరుషి పాల్గొని మాట్లాడుతూ జనగామ పట్టణ కేంద్రంలో న్యాయవాద దంపతులు కేసు విషయంలో స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్ళితే పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీసులు జరిపిన చర్య అనాగరికం, సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునే రోజని దీనిని ప్రజాస్వామ్య వ్యవస్థను గౌరవించే ప్రతిఒక్కరు ఖండించాలని తెలిపారు. అలాగే ఈ దాడిలో అత్యుత్సాహం ప్రదర్శించిన పోలీస్ సీఐ, ఎస్ఐ, లేడి ఎస్ఐ మరియు ఇతర పోలీస్ సిబ్బందిని వెంటనే విధుల నుండి తొలగించి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. చట్టాన్ని రక్షించాల్సిన వారే చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే న్యాయం ఏం చెయబోతుందో, చట్టం ఎవరి పక్షం న్యాయం ఎవరి పక్షమో ఈ ఘటన వల్ల సామాన్య ప్రజలకు తెలిసేలా చర్య తీసుకుంటామని తెలిపారు. చట్టం ఎవరికీ చుట్టం కాదు, తప్పు ఎవరు చేసిన శిక్షార్హులే, కానీ చట్టానికి బద్దులుగా ఉన్నవారే చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటే న్యాయం చట్టానికి అడ్డుకట్టలా ఎలా నిలబడుతుందో అనేక సంఘటనలు చరిత్రలో చూశామని, చదివామన్నారు. ఇప్పటికైనా పోలీస్ ఉన్నతాధికారులు జాప్యం చేస్తూ దొషులను రక్షించే ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. తక్షణమే దాడికి పాల్పడిన సంబంధిత పోలీస్ అధికారులను బేషరతుగా విధులనుండి తప్పించి వారిపై చట్ట, న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఘటనపై న్యాయవాదులు విధులను బహిష్కరించారని, వెంటనే చర్యలు చేపట్టాకుంటే పోరాటం ఉదృతం చేస్తామని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి ఘటనలు పునఃరావృతం కాకుండా తక్షణమే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకరావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బాలకిషన్ గౌడ్, జనరల్ సెక్రెటరీ నక్క సిద్ధులు, ట్రెజరర్ చంద్రశేఖర్, లైబ్రరీ సెక్రెటరీ గొంగిడి నరసింహులు, స్పోర్ట్స్%డ%కల్చరల్ సెక్రెటరీ పసునూరి మురళి, లేడీస్ సెక్రెటరీ నల్ల రేణుక, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మరియు నిరసన దీక్షలో పాల్గొన్న సీనియర్ న్యాయవాదులు ఎం జాన్ రెడ్డి, శ్రీరామ్ శ్రీనివాస్, నాగరాజ్ శర్మ, మహీదర్ రావు, బిట్ల వెంకట్ నర్సయ్య, ఏ లక్ష్మణ్ స్వామి, కోట శంకర్, ఎండబట్ల టి. రాజయ్య, పరశురాములు, అశోకవర్ధన్ రెడ్డి, ఇర్రి అశోక్, ఉమాపతి, రామకృష్ణ, పసునూరి మురళి, గొంగిడి నర్సింహులు, ప్రశాంత్, దయ మహమ్మద్ ముజీబ్ బిట్ల గణేష్, మోతే సంపత్, బాల్నే సంపత్, జోగు సంపత్, పర్వత యుగేందర్ కందగట్ల శ్రావణ్ కుమార్, గుగులోతు శ్రీనివాస్, వినయ్, రవి, ఏం. హరీష్ రెడ్డి మహిళా న్యాయవాదులు మేకల స్వప్న, బిర్రు స్వప్న, జోష్న, తుప్పల భవాని, రేఖ, రాధిక తదితరులు పాల్గొన్నారు.




## పాఠశాలల పర్యవేక్షణ అధికారుల పోస్టులను భర్తీచేయాలి

జనగామ ఆగస్ట్ 08 (ప్రజామంటలు):
రాష్ట్రంలో ఎంఇఓ పోస్టుల భర్తీ కోర్ట్ పరిధిలో ఉన్నందున ప్రత్యామ్నాయం చూసి పర్యవేక్షణ అధికారులను భర్తీ చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి డిమాండ్ చేశారు. జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన టి ఎస్ యు టి ఎఫ్ ముఖ్యకార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన చావా రవి మాట్లాడుతూ ప్రభుత్వ విద్య బలోపేతానికి ఈ మధ్య జరిగిన బదిలీలు ,పదోన్నతులు దోహదపడుతాయని అలాగే పర్యవేక్షణ అధికారుల పోస్టులను భర్తీ చేయడం ద్వారా నాణ్యత పెరుగుతుందని, కోర్టులో ఉన్న కేసు కారణంగా భర్తీ చేయలేని పరిస్థితి ఉందని ,ఏకీకృతం సాధ్యం కాని పరిస్థితిలో మండల పరిషద్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పోస్టులను సృష్టించాలని 2009 లోనే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ పెడ చెవిన పెట్టిన ఫలితంగా విద్యారంగంలో సంక్షోభం నెలకొందని ,ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సామరస్యంగా ఏకీకృత సమస్యను పరిష్కరించాలని సాధ్యం కానప్పుడు దామాషా పద్దతిలో ప్రభుత్వ, పంచాయతీ రాజ్ టీచర్స్ కు పదోన్నతులు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస రావు, జిల్లా కార్యదర్శులు కృష్ణ, వెంకట్, వివిధ మండలాల బాధ్యులు ఆగయ్య, రవీందర్, అమర్నాథ్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



## బస్సు కిందపడి మరణించిన వరుణ్ తేజ్ కుటుంబానికి చిలువేరు అభిగౌడ్ ఆర్థిక సహాయం

జనగామ ఆగస్ట్ 08 (ప్రజామంటలు):
జనగామ జిల్లా అడవికేశాపూర్ రత్నాల భాయ్ తండా గ్రామానికి చెందిన బానోతు గణేష్ కుమారుడు 1వ తరగతి చదువుతున్న బానోత్ వరుణ్ తేజ్ పాఠశాలకి వెళ్లి వస్తూ అదే పాఠశాల బస్సు కింద పడి మరణించగా యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులుగా పోటీ చేస్తున్న ఎన్ ఎస్ యు ఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి 5,000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్.ఎల్.సి నాగపూరి రాజలింగం కుమారుడు నాగపూరి కిరణ్ కుమార్, జనగామ మండల యువజన కాంగ్రెస్ అభ్యర్థి బాల్నే నరేష్, మాజీ మండల అధ్యక్షులు కొన్నే మహేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు భిక్షపతి, జనగామ మండల ఉపాధ్యక్షులు బన్సీ నాయక్, జనగామ మండల కార్యదర్శి తొట్టె నరేందర్, మాజీ మండల ఉపాధ్యక్షులు గుజ్జుల మధు, సీనియర్ నాయకులు ఉటుకురి సారయ్య, ఎర్రకుంట తండా గ్రామ శాఖ అధ్యక్షుడు రామవత్ శ్రీకాంత్, బతిని నిఖిల్, బలరాం నాయక్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ నాంపల్లి అశోక్, జ్యోతి బాస్, యాసరపు పరశురాములు పాల్గొన్నారు.



## కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలని ఎం.పి. లకు డా. జేరిపోతుల పరశురామ్ వినతిపత్రాలు

జనగామ ఆగస్ట్ 08 (ప్రజామంటలు):
రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్ఫూర్తి ప్రధాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలని న్యూఢిల్లీ లో రాజ్యసభ, పార్లమెంట్ సభ్యులు కు కరెన్సీ పై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ వినతిపత్రాలు అందజేశారు. ఢిల్లీలో ఉత్తరప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి రాజ్యసభ సభ్యులు దినేష్ శర్మ ,భారత్ జోడో జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ యోగేంధర్ యాదవ్, ఓబిసి పార్లమెంట్ ఫ్లో లీడర్ బీద మస్తాన్ రావు, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అద్దంకి దయాకర్ కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ న్యాయమైన డిమాండ్ సాధన కోసం సంపూర్ణ మద్దతు ఇస్తా మని హామీ ఇచ్చారని కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ తెలిపారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను వెతికి బాధితునికి అప్పగింత శభాష్ అనిపించుకున్న కొడిమ్యాల పోలీసులు




కొడిమ్యాల ఆగస్ట్ 08 (ప్రజామంటలు):
కొడిమ్యాల పట్టణంలో చెన్న దేవేందర్ అనే యువకుడు ఇంటి నుండి ఎమ్మార్వో ఆఫీస్ కు బైకు మీద వెళ్తుండగా గత ఒక సంవత్సరం కింతం మార్గమధ్యంలో సెల్ఫోన్ పడిపోయింది ఫోన్ పోగొట్టుకోగా..అంతటా వెతికిన దొరకక పోవడంతో వెంటనే పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగా స్పందించిన కొడిమ్యాల టౌన్ ఎస్.ఐ. పోలీస్ సిబ్బంది బాధితుని వద్ద నుండి ఫిర్యాదు తీసుకొని ఆయన చెప్పిన వివరాల ప్రకారం క్రైమ్ పార్టీ, సైబర్ పోలీసులను అలర్ట్ చేసి పట్టణంలో పలుచోట్ల వెతికించగా ఫోన్ పోయిన సంవత్సరం తర్వాత అయిన వెతికి కనిపెట్టి స్వాధీనం చేసుకున్నారు. ఫోన్ పోగొట్టుకున్న బాధితుడు చెన్న దేవేందర్ కు అందించారు. పోగొట్టుకున్న సెల్ ఫోను దొరికే విధంగా ప్రయత్నం చేసినందుకు సబ్ ఇన్స్పెక్టర్ సందీప్ కి పోలీస్ సిబ్బందికి చెన్న దేవేందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎస్.ఐ, హెడ్ కానిస్టేబుల్, పిసి ఉన్నారు.

## ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను కలిసిన గురుకుల మెరిట్ జాబితా అభ్యర్థులు

జగిత్యాల ఆగస్ట్ 08 (ప్రజామంటలు):
తెలంగాణ గురుకుల బోర్డు చేపట్టిన ఉపాధ్యాయ నియామకాలలో డిసెన్డింగ్ ఆర్డర్ చేపట్టగా పోవడం వలన పలు నోటిఫికేషన్లకు సంబంధించి పోస్టుల కేడర్ వేరు అయినప్పటికీ పేపర్లు ఉమ్మడిగా నిర్వహించడం వల్ల కొంతమంది అభ్యర్థులకు ఒకటి కంటే ఎక్కువ ఉద్యోగాలు రావడం జరిగిందని, అట్టి అభ్యర్థులు ఇతర ఉద్యోగాలలో చేరకపోవడం వల్ల దాదాపు 2500 పోస్టులు భర్తీ కాకుండా మిగిలిపోయే పరిస్థితి ఏర్పడిందని మిగిలిన పోస్టులకు తదుపరి మెరిట్ అభ్యర్థులతో భర్తీ చేసే విధంగా సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,అభ్యర్థులకు న్యాయం చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని కలిసి వినతిపత్రాన్ని అందజేసిన గురుకుల మెరిట్ జాబితా అభ్యర్థులు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.



# ఉద్యమానికి ఊపిరి పోసింది జగిత్యాల జర్నలిస్టులే

## విలేఖరులను చిన్న చూపు చూడడం తగదు - వెంటనే ఇండ్ల స్థలాలు ఇచ్చి, నిర్మాణం చేపట్టాలి

## ఆల్ ఇండియా మీడియా అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి డిమాండ్




జగిత్యాల ఆగస్ట్ 08 (ప్రజామంటలు):
జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో గత ఆరు రోజులుగా కొనసాగుతున్న జర్నలిస్టుల నిరసన దీక్షకు గురువారం ఆల్ ఇండియా మీడియా అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి హాజరై దీక్షలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో చల్ల బడిన ఉద్యమానికి ఊపిరి పోసింది జగిత్యాల జర్నలిస్టులేనని పేర్కొన్నారు. ఆనాడు జగిత్యాల జర్నలిస్టులు - తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్రీ జోన్ సమస్య పై అవగాహన సదస్సుతోనే ఉద్యమం ఉవ్వెత్తున లేచిందని సూచించారు. దాని ఫలితంగా పోలిటికల్ జెఎసి ఏర్పాటు, సకల జనుల సమ్మె ఇతరత్రా ఉద్యమాలు జగిత్యాలలో పుట్టి రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. వాటన్నిటితోనే రాష్ట్ర సాధన సాధ్యం అయిందని వివరించారు. స్వరాష్ట్రంలో పెరిగిన జీతాలు తీసుకుంటున్న ఈ ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వాలు ఉద్యమ కాలంలో పనిచేసిన జర్నలిస్టులను కూడా గుర్తించక పోవడం బాధాకరం అన్నారు. వెంటనే స్థానిక ఎమ్మెల్సీలు టి.జీవన్ రెడ్డి, ఎల్.రమణ, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్, పాలక వర్గం నిర్ణయించుకొని జగిత్యాల జర్నలిస్టులకు అందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్ల నిర్మాణం కూడా ప్రభుత్వం ద్వారా చేపట్టి పూర్తి చేయాలని చుక్క గంగారెడ్డి డిమాండ్ చేశారు. లేని పక్షంలో జర్నలిస్ట్ సంఘాలన్నీ ఏకమై ఉద్యమాలను మరింత ఉధృతం చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఇండ్ల స్థలాలు - ఇండ్లు ఇచ్చేది ఈ నాయకుల బాధ్యత అని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు. బుగ్గారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దూడ జీవన్ మాట్లాడుతూ జర్నలిస్టుల దీక్షకు మేము మద్దతు తెలియజేస్తున్నామని అన్నారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఇకముందు చేసే ఉద్యమాలలో కూడా బాధ్యతగా పాల్గొంటామని హామీ ఇచ్చారు. బుగ్గారం ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు చిర్ర సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి తిరుపతి, నక్క శంకర్, కల్లెం నగేష్ తదితరులు చుక్క గంగారెడ్డి వెంట పాల్గొన్నారు.

# విత్తనోత్పత్తి రైతుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

# రాష్ట్ర అధ్యక్షుడిగా వర్ణ వెంకటరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

## జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగిన రాష్ట్ర సదస్సులో పలు తీర్మానాలు

జమ్మికుంట ఆగస్ట్ 08 (ప్రజామంటలు):
ఐక్య ఉద్యమాలు, పోరాటాల ద్వారానే రైతు సమస్యలు పరిష్కార అవుతాయని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ అన్నారు. జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో విత్తన రైతుల సంఘం రాష్ట్ర సదస్సు కు ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీని ఉద్దేశించి మాట్లాడారు. దేశంలో రైతు ఆత్మహత్యలు ప్రతి ఏటా పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న మోడీ ప్రభుత్వం అందుకు అనుగుణంగా బడ్జెట్లో వ్యవసాయ రంగానికి తగిన నిధులు కేటాయించడం లేదన్నారు. రైతుకు గిట్టుబాటు ధర లేకపోవడం మూలంగా పెట్టిన పెట్టుబడులు కూడా రావడంలేదని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేస్తే రైతాంగానికి మేలు జరుగుతుందన్నారు. కార్పొరేట్ , బహుళజాతి కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను తెస్తే రైతాంగం పెద్ద ఎత్తున 13 నెలల పాటు ఆందోళన పోరాటాలు నిర్వహించి, మూడు నెలల చట్టాలను వెనక్కి కొట్టారని గుర్తు చేశారు. దేశంలోనే గుర్తుండిపోయే చారిత్రాత్మకమైన పోరాటంగా అభివర్ణించారు. వ్యవసాయం రైతుకు లాభసాటి అయ్యే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధివిధానాలు రూపొందించాలన్నారు. విత్తన ఉత్పత్తి రైతుల సంఘం నూతన కమిటీ రాష్ట్రవ్యాప్తంగా విత్తన రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి, రైతులను ఐక్యం చేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అనంతరం పలు తీర్మానాలు చేశారు

1)పంట నష్టపోయిన రైతులకు విత్తన కంపెనీలే నష్టపరిహారం చెల్లించాలి.

2) ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకోవాలి. ప్రతి రైతు కుటుంబానికి ఒక ఉద్యోగం, 20 లక్షల పరిహారం చెల్లించాలి. 3) జర్మనేషన్ టెస్టు రైతుల ముందే చేయాలి. ఎలాంటి కటింగులు పెట్టకూడదు. 4) ఉత్పత్తి ఒప్పందం కంపెనీ రైతులతో చేసుకున్నప్పుడు రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ ద్వారా డిపాజిట్ చేయాలి. 5) విత్తన ఉత్పత్తి భూమిలో పనిచేయడం వలన చర్మవ్యాధులు, క్యాన్సర్, గుండె జబ్బులు వస్తున్నాయని, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి. 6) సమగ్రమైన రైతు రక్షణ చట్టం చేయాలి. 7) రైతుల నుండి సేకరించే విత్తనాలకు శాస్త్రీయంగా ధర నిర్ణయించి అమలు చేయాలి. 8) నకిలీ విత్తనాలను అరికట్టాలి. 9) అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

10) విత్తన రైతుకు సాంకేతిక సలహాలు, వడ్డీ లేని రుణ సౌకర్యం కంపెనీలు కల్పించాలి. 11) ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన నష్టాలకు కంపెనీలే బాధ్యత వహించాలి. విత్తన రైతులకు పంటల బీమా, రైతు బీమా ప్రీమియం కంపెనీలే చెల్లించాలి. 12) విత్తన రైతులకు శాస్త్రవేత్తలతో సమావేశాలు ఏర్పాటుచేసి ట్రైనింగ్ ఇప్పించాలి. మార్కెట్ కమిటీల ద్వారా విత్తనోత్పత్తి రైతులకు సలహాలు, సూచనలు, విత్తన నిల్వ సౌకర్యం కల్పించాలి. ఈ సదస్సులో జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్మారెడ్డి రాజిరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు మిల్కూరి వాసుదేవరెడ్డి, జిల్లా నాయకులు



శీలం అశోక్, గుండేటి వాసుదేవ్, కాగిత లింగారెడ్డి, బి రాజు,అశోక్ రెడ్డి, రాజిరెడ్డి,యుగంధర్, మల్లయ్య, తిరుపతి, శోభన్, లతోపాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక:
విత్తనోత్పత్తి రైతుల సంఘం రాష్ట్ర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కన్వీనర్ గా వర్ణ వెంకట్ రెడ్డి, కమిటీ సభ్యులుగా చల్లారపు తిరుపతిరెడ్డి, శ్రీనివాసరావు, బాసిర సంపత్ రావు, చెలుపూరి రాము, వి. చంద్రమౌళి, రమాదేవి, రాయిశెట్టి రమేష్ లు ఎన్నికయ్యారు.



# మార్కెట్ వైస్ చైర్మన్ గా అవకాశం కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి...!

## సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బుర్ర కుమార్ గౌడ్

జమ్మికుంట ఆగస్ట్ 08 (ప్రజామంటలు):
రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కొత్తకొండ దేవస్థానం వీరభద్ర స్వామి దేవాలయంలో కలిసి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పదవి కల్పించాలని జమ్మికుంట పట్టణ మాజీ ఉపాధ్యక్షుడు బుర్ర కుమార్ గౌడ్ కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత 30 సంవత్సరాలుగా పార్టీలోనే కొనసాగుతూ ఎన్ని అడ్డంకులు అవాంతరాలు వచ్చిన పార్టీని వీడకుండా పార్టీ కోసం కష్టపడి పనిచేశానని, ఉప ఎన్నిక సమయంలో ఎవరెన్ని ప్రలోభాలకు గురి చేసిన పార్టీ సంక్షేమమే ధ్యేయంగా పనిచేశానని, కార్యకర్తలను తయారు చేశానని పార్టీ కష్టకాలంలో బూత్ లెవెల్ స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు అందర్నీ సమన్వయం చేసి పార్టీ సంక్షేమం ధ్యేయంగా పని చేశాను అని అన్నారు. రైతు సమస్యల పై బహిరంగంగా నిలదీసినందుకు అప్పటి ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి హేళన చేశారని, అయినప్పటికీ కూడా రైతుల, హుజరాబాద్ నియోజకవర్గం ప్రజల సమస్యల పట్ల అనేక సందర్భాలలో అప్పటి అధికార పార్టీ టిఆర్ఎస్ తో కొట్లాడినట్లు గుర్తు చేశారు. తన విజ్ఞప్తిపై రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.






# ధర్మ సమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా తాళ్ల నరేష్ నియామకం

చిగురుమామిడి ఆగస్టు 08 (ప్రజామంటలు):
ధర్మసమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన తాళ్ల నరేష్ ను నియమించినట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా రీజినల్ ఇంచార్జ్ చిలువేరు శ్రీకాంత్ తెలిపారు. గురువారం జిల్లా కార్యాలయంలో జిల్లా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాళ్ల నరేష్ మాట్లాడుతూ.... మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, కాన్షిరామ్ పోరాటాన్ని కొనసాగించే ఏకైక పార్టీ ధర్మ సమాజ్ పార్టీ మాత్రమేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తొంబై శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజల రాజ్యాధికారమే లక్ష్యంగా ధర్మ సమాజ్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు. పైన నమ్మకం ఉంచి జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షులు విశారదాన్ మహారాజ్, రీజినల్ ఇంచార్జ్ చిలువేరు శ్రీకాంత్, జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలపేతం కోసం పనిచేస్తానని తెలిపారు.

# బాధితులకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం

## నారాయణగిరి లో ఎన్ఆర్ఐ వల్లపురెడ్డి రాం రెడ్డి కృషితో సాకారం

ధర్మసాగర్ ఆగస్ట్ 08 (ప్రజామంటలు):
అనారోగ్యంతో బాధపడుతున్న భాదితులకు సీఎం సహాయ నిధి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామానికి చెందిన సుమారు 20 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వల్లపురెడ్డి రాం రెడ్డి గ్రామానికి చెందిన పలువురు బాధితుల సమస్యలను ఎమ్మెల్యే కడియం దృషికి రావడంతో వారికీ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థికసాయం అందించేలా కృషి చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియంకి, వల్లపురెడ్డి రాం రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ మడికంటి రాజయ్య, మాజీ సర్పంచ్ బుద్దే రమేష్, మాజీ ఉపసర్పంచ్ పుట్ట కుమార్, కడియం యువసేన అధ్యక్షుడు గంటే కృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వక్కల కర్ణాకర్, వక్కల శ్రీనివాస్, వక్కల వీరన్న, భాష బోయిన రాజు, ఈర్ల రాకేష్, మడికంటి యాకన్న, ఎండి అబ్బులు, తదితరులు పాల్గొన్నారు.



# ధర్మపురి పట్టణ త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి

## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

(రామ కిష్టయ్య సంగన భట్ల)

ధర్మపురి ఆగస్ట్ 08 (ప్రజామంటలు):
ధర్మపురి క్షేత్ర వాసులకు నిరంతర త్రాగు నీరు అందించే విషయంలో ప్రత్యేక దృష్టితో కృషి చేస్తున్నామని, ముఖ్యమంత్రి సహకారం కూడా తమ ప్రయత్నానికి తోడై ఉందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి పట్టణంలోని స్థానిక కూరగాయల మార్కెట్ లో గురువారం ఏర్పాటు చేసిన అమృత్ 2.0 ప్యాకేజీ -1 ద్వారా ధర్మపురి ప్రాంతానికి నీరు అందించాలనే ఉద్దేశంతో రూపొందించిన నీటి సరఫరా ప్రాజెక్ట్ కి సంబందించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గావించారు. అనంతరం ధర్మపురి మున్సిపాలిటి లోని ఇందిరమ్మ కాలనీ కి సంబందించిన అర్హులైన 60 మంది లబ్ధిదారులకు ఇంటి నంబర్లను కేటాయించగా వారికి ఇంటి నంబర్లకు సంబందించిన ఓనర్ షిప్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.... ధర్మపురి ప్రాంతానికి నీరు అందించాలనే ఉద్దేశ్యంతో రూపొందించిన ప్రాజెక్టు కు శంకుస్థాపన చేయడం సంతోషకరమని, గత ప్రభుత్వ



నాయకుల అనాలోచిత నిర్ణయాల వల్ల తలపున గోదావరి ఉన్న ఇక్కడి ప్రాంతానికి నీరు అందని పరిస్థితి ఉందని, ధర్మపురి నియోజకవర్గానికి సాగు నీరు త్రాగు నీరు అందించే విషయం గురించి రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి వివరించడం జరిగిందని, ఆయన కూడా ధర్మపురి నియోజకవర్గానికి నీరు అందించే విషంలో ప్రభుత్వం నుండి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందనీ, ఈ ప్రాంతానికి సంబంధించి త్రాగు నీరు అందించే విషయం తన శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సత్తమ్మ, వైస్ చైర్మన్ రామయ్య, కమిషనర్ శ్రీనివాస రెడ్డి, కౌన్సిలర్ సభ్యులు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రష్యాలోని ఉక్రెయిన్ సైన్యం

## - సరిహద్దుల్లో భీకర పోరు..

## - ఉక్రెయిన్ నియంత్రణలోకి కీలక గ్యాస్ కేంద్రం..

మాస్కో (ప్రజామంటలు):
ఉక్రెయిన్ బలగాలు తమ భూభాగంలోకి ప్రవేశించినట్లు రష్యా ఆరోపించింది. దీంతో కుర్స్క్ ప్రాంతంలో ఆత్యయిక స్థితి విధించినట్లు ఆ ప్రాంత గవర్నర్ అలెక్సీ స్మిర్నోవ్ ప్రకటించారు.శత్రు సైనికులను తరిమికొట్టడం కోసమే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్ చర్యలు రెచ్చగొట్టేలా ఉన్నాయని అధ్యక్షుడు పుతిన్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో తెలిపారు. జనావాసాలపైకి విచక్షణారహితంగా కాల్పులు జరుపుతున్నారని ఆరోపించారు.రష్యా సేనలు ఉక్రెయిన్ బలగాలతో భీకర పోరు కొనసాగిస్తున్నట్లు మాస్కో తెలిపింది. ఇప్పటి వరకు ఐదుగురు సామాన్య పౌరులు మరణించినట్లు పేర్కొంది. మరో 31 మంది తీవ్రంగా గాయపడ్డట్లు తెలిపింది. వీరిలో ఆరుగురు చిన్నారులు ఉన్నట్లు వెల్లడించింది. దీనిపై ఇప్పటి వరకు ఉక్రెయిన్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.మంగళవారం సాయంత్రం దాదాపు 1000 మంది ఉక్రెయిన్ సైనికులు, 11 యుద్ధ ట్యాంకులు, 20 సాయుధ వాహనాలు సుడ్జా పట్టణంలోకి ప్రవేశించినట్లు మాస్కో తెలిపింది. దీంతో పరిసర ప్రాంతాల్లోని గ్రామాల్లో రష్యా సైనికులు వారితో పోరాడుతున్నట్లు పేర్కొంది. ప్రజలు ఎవరూ బయటకు రావొద్దని ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించింది. యుద్ధ విమానాలను సైతం రంగంలోకి దించింది. ముందస్తు జాగ్రత్తగా ప్రమాదకర ప్రాంతాల నుంచి ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించింది.2022 ఫిబ్రవరిలో రష్యా - ఉక్రెయిన్ మధ్య యుద్ధం ప్రారంభమైన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఈ స్థాయిలో ఉక్రెయిన్ బలగాలు రష్యా భూభాగంలోకి ప్రవేశించడం ఇదే తొలిసారి. సుడ్జా గ్యాస్ కేంద్రాన్ని ఉక్రెయిన్ బలగాలు తమ నియంత్రణలోకి తీసుకున్నట్లు ఆ దేశ ఎంపీ ఓలెక్సియ్ హోన్చరెంకో బుధవారం సాయంత్రం ప్రకటించారు. రష్యా నుంచి ఐరోపా దేశాలకు గ్యాస్ ఈ కేంద్రం నుంచే సరఫరా అవుతోంది. ఈయూకి గ్యాస్‌ను సరఫరా చేసేందుకు రష్యాకు ఉన్న ఏకైక మార్గం ఇదే. హోన్చరెంకో తాజా ప్రకటనతో రష్యాలోకి తమ బలగాలు ప్రవేశించినట్లు ఉక్రెయిన్ అనధికారికంగా అంగీకరించినట్లేనని మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి.

# బౌద్ధనగర్ లో స్వచ్ఛదనం-పచ్చదనం

సికింద్రాబాద్ ఆగస్ట్ 08 (ప్రజామంటలు):
సికింద్రాబాద్ నియోజకవర్గం బౌద్ధనగర్ డివిజన్ పరిధిలోని గొల్ల పుల్లయ్య బావి అశోక్ నగర్ లో అధికారులు గురువారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మెడికల్ క్యాంపులో స్థానికులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అనంతరం బస్తీ వాసులకు మొక్కలను అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కంది శైలజ, రెడ్ క్రాస్ యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎలిజబెత్ రాణి, ఏఎంసి ఓమర్, సురేష్, చందు పాల్గొన్నారు.




# సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసి, మొక్కలు నాటిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి





ధర్మసాగర్ ఆగస్ట్ 08 (ప్రజామంటలు): ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎం.పి.డి.ఓ. కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వన మహోత్సవంలో భాగంగా ఎం.పి.డి.ఓ. కార్యాలయంలో మొక్కలు నాటారు. మండలానికి చెందిన 107 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 30 లక్షల 60 వేల 500 రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు మాట్లాడుతూ.... నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులను చేపడతామని, అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ నినాదమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజల అభీష్టం మేరకు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తామని పేర్కొన్నారు. వ్యవసాయం దండగ కాదు.. పండుగ అని రాష్ట్ర ప్రభుత్వం నిరూపిస్తున్నదని వెల్లడించారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజాపాలన కొనసాగుతున్నదని అన్నారు.. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు దేశంలో ఎక్కడ లేని విధంగా 2 లక్షల రూపాయలలోపు రైతు రుణ మాఫీ జరుగబోతుందని తెలిపారు. తెలంగాణలో 31 వేల కోట్ల రైతు రుణమాఫీ దేశచరిత్రలోనే రికార్డు అని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రం కూడా ఇంతవరకు ఇన్ని వేల కోట్ల రూపాయలకు రైతుల కోసం కేటాయించలేదన్నారు. ఇది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే సాధ్యం అయిందన్నారు. వచ్చే నెలలో ఎకరానికి 7,500 రూపాయల చొప్పున రైతు భరోసా అందజేయబోతున్నామన్నారు. నియోజకవర్గ సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి పనులను చేపడుతూ అర్హులందరికీ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి..

## హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట ఆగస్ట్ 08 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేద బిడ్డల పెళ్లిల కోసం ఉన్నతంగా ఆలోచించి మహోత్తరమైన కల్యాణ లక్ష్మి అనే పథకాన్ని తీసుకువచ్చారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం హుజరాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట మండలంలో %వీణూ% ఆఫీస్ లో ఏర్పాటుచేసిన కల్యాణ లక్ష్మి చెక్కున పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. కళ్యాణ లక్ష్మి ద్వారా ఎంతోమంది పేద కుటుంబాలకు ఆర్థికంగా కొంత ఉపశమనం ఉంటుందని అన్నారు. కెసిఆర్ ఆలోచనతో కల్యాణ లక్ష్మి పథకం 50వేలతో మొదలై క్రమేపి 75 వేల నుంచి లక్ష 116 లు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో 6 గ్యారంటీలలో భాగంగా కళ్యాణ్ లక్ష్మీ పథకం కింద లక్ష 116 లతోపాటు తులం బంగారం ఇస్తానని చెప్పారని వెంటనే దానిని లబ్ధిదారులందరికి అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే డిసెంబర్ 9 తర్వాత పెళ్లిళ్లు చేసుకున్న వారందరికీ ఈ పథకం కింద తులం బంగారం ఇవ్వాలని అన్నారు. దీంతోపాటు హుజురాబాద్ నియోజకవర్గం లో ఏ కుటుంబానికి కష్టం వచ్చిన అన్నా అంటే నేనున్నానంటూ ఇలాంటి సమస్యనైనా పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు.

# ఎన్టీఆర్ లెజెండరీ అవార్డుకు ఎంపికైన నలువాల రాము



రాయికల్ ఆగస్ట్ 08 (ప్రజామంటలు): ప్రముఖ సేవా సంస్థ అయిన అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతిని పురస్కరించుకొని పలు రంగాల్లో సేవలందించి ప్రతిభావంతులకు ఈనెల 10వ తేదీన లెజెండరీ అవార్డులు ప్రధానం చేయనున్నారు. ఇందులో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు తెలంగాణ ఉద్యమ కళాకారుడు, నలువాల రాము తాను చేసిన సేవలకు గాను ఎన్టీఆర్ లెజెండరీ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎస్ సరోజనమ్మ తెలిపారు. ఈనెల 10వ తేదీ రోజున హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రముఖులు, విశిష్ట అతిథులు చేతులమీదుగా ఈ అవార్డును అందుకోనున్నారు. ఈ అవార్డుకి ఎంపికైనందుకు గాను గ్రామీణ వైద్యుడు తెలంగాణ ఉద్యమ కళాకారులు నలువాల రాము ను గ్రామీణ వైద్యులు ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు రాము ను అభినందించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ.... అవార్డుకి ఎంపిక చేసినందుకు ఫౌండర్ ప్రెసిడెంట్, అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ చైర్మన్ డాక్టర్ ఎస్ సరోజనమ్మకి కృతజ్ఞతలు తెలిపారు.

# ర్యాగింగ్ చేయడం నేరం

## ర్యాగింగ్ లాంటి అసాంఘిక చర్యకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు

## కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను, నడవడికను గమనించాలి

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల ఆగస్ట్ 08 (ప్రజామంటలు): విద్యార్థులు ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఇది అత్యంత అమానుష చర్యని, తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం, వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచి విద్యార్థి లక్ష్యం కాదు అని తెలిపినారు. ర్యాగింగ్ చేయడం నేరమని, ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది హెచ్చరించారు. విద్యార్థులు సీనియర్స్, జూనియర్స్ అనేది లేకుండా స్నేహపూర్వకంగా కలిసి మెలిసి విద్యనభ్యసించాలని సూచించారు. ర్యాగింగ్ లాంటి కేసుల్లో ఇరుకుంటే వారి బంగారు భవిష్యత్తు కోల్పోతారు. వ్యసనాలకు బానిసై విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. సరదాలకు వెళ్ళి కష్టాలను కొని తెచ్చుకోవద్దని, తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. సీనియర్లు ఆదేశించినప్పటికీ, ఫ్రెషర్లు తమ ఇష్టానికి వ్యతిరేకంగా ఏదైనా చేయడం మానుకోవాలి, విద్య సంస్థల యజమానులకు పిర్యాదు చేయాలని అన్నారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేస్తూ దోషులుగా నిలవద్దని కోరారు. ర్యాగింగ్ కు పాల్పడే వారి వివరాలను డయల్ 100 కు తెలియజేసి పోలీసు సహాయం పొందవచ్చు అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైందని అన్ని విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సులు నిర్వహించాలని, యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను, సిబ్బందిని ఆదేశించడం జరిగినదని తెలిపినారు. యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను, నడవడికను గమనించాలని తెలిపినారు. ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు అన్నారు.



# బీఆర్ఎస్వి టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్ ఆధ్వర్యంలో పాఠశాలల సందర్శన

జమ్మికుంట ఆగస్ట్ 08 (ప్రజామంటలు): బిఆర్ఎస్వి టౌన్ అధ్యక్షులు కొమ్ము నరేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల మరియు విద్యోదయ పాఠశాల సందర్శన నిర్వహించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ.... విద్యార్థుల సమస్యల పట్ల ఎప్పుడు విద్యార్థులకు వెనిదండగా ఉంటామని విద్యార్థులకు మనోధైర్యం నింపడం జరిగింది దానితోపాటు విద్యార్థులు చెప్పిన పలు సమస్యలపై భవిష్యత్తులో ఆ సమస్య పరిష్కారం దిశగా కార్యక్రమాలు చేపడతామని విద్యార్థులకు హామీ ఇవ్వడం తో పాటు కెమిస్ట్రీ లెక్చర్ లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే కెమిస్ట్రీ లెక్చరర్ ను కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగింది. విద్యోదయ పాఠశాలలో విద్యార్థులతో పలు విషయాలను చర్చించడం జరిగింది అందులో భాగంగా విద్యార్థుల నుండి అధిక ఫీసులు వసూలు చేస్తున్నారా సమయానికి క్లాసులు నిర్వహిస్తున్నారు. బీఈడీ చేసిన ఉపాధ్యాయులతో బోధనాలను కొనసాగిస్తున్నారా ఆటల సమయం ఇచ్చి పీఈటీని నియమించారా లేదా హాస్టల్లో భోజన సౌకర్యాలు సక్రమంగా ఉన్నాయా లేవా అని విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది విద్యార్థులకు ఎప్పుడు అండగా ఉంటామని సమస్య ఉన్న మాకు చెప్పగలరని వారికి మనోధైర్యాన్ని నింపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు అప్పని హరీష్ వర్మ, చింతల కౌశిక్, పనికారి రమేష్, రాపర్తి అరవింద్, ఓలాల శ్రీకాంత్, యారా సుమన్, వీరారపు నాగ హనుమ, పసుల బన్నీ, పోతన వేణి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# సీతాఫల్మండి లో స్వచ్ఛదనం-పచ్చదనం



సికింద్రాబాద్ ఆగస్ట్ 08 (ప్రజామంటలు): స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు సీతాఫల్మండి టిఆర్టి క్వాటర్స్ లోని పార్కులో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ సామల హేమ మొక్కలు నాటారు. పచ్చటి మొక్కలు నాటడమంటే భవిష్యత్తు తరాలకు మంచి భరోసా ఇవ్వడమేనని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే బాధ్యతను తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సుభాష్ రావు, జీహెచ్ఎమ్సీ ఏఈ కౌశిక్, వార్డు కార్యాలయ ఇచార్జ్ సంధ్య, సిఓ దనశ్రీ, హార్టికల్చర్ ఇన్చార్జి సురేష్, శానిటేషన్ సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులు శేఖర్, అశ్విన్, రాజేష్, బాలాజీ, లక్ష్మి, లలిత, సరోజినీ పాల్గొన్నారు.

# మొక్కలు నాటి సంరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక భాధ్యత

## పచ్చదనం స్వచ్ఛదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## అర్బన్ పార్కు ఏర్పాటుతో ప్రజలకు ఆహ్లాదం - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్





జగిత్యాల ఆగస్ట్ 08 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ దనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జగిత్యాల పురపాలక శాఖ వారి ఆద్వర్యం లో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద పరెడ్ మైదానం లో పాల్గొని మొక్కలు నాటిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ,జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీం రావ్, డీఎస్పీ రఘు చందర్, కమిషనర్ సమ్మయ్య,స్థానిక కౌన్సిలర్ శ్రీలత రామ్మోహన్ రావు, సిఐ కృష్ణ రెడ్డి, ఏఓ శ్రీనివాస్, కౌన్సిలర్ లు, నాయకులు, ఎస్ఐ లు, ఆర్ ఐ లు, అధికారులు, పోలీస్ సిబ్బంది, మహిళలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ ను సన్మానించిన బీఎస్పీ నేత

## కరీంనగర్ పార్లమెంటు బీఎస్పీ కంటెస్టెడ్ అభ్యర్థి మారేపల్లి మొగిలయ్య..



జమ్మికుంట ఆగస్ట్ 08 (ప్రజామంటలు): ఇటీవల బదిలీపై నూతనంగా జమ్మికుంట తహసిల్దారుగా వచ్చిన రమేష్ బాబును సీనియర్ బీఎస్పీ నాయకుడు కరీంనగర్ పార్లమెంటు కంటెస్టెడ్ అభ్యర్థి మారేపల్లి మొగిలయ్య గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించాడు. ఈ సందర్భంగా తాసిల్దార్ గారికి పేద బడుగు బలహీన వర్గాల సంబంధించిన ప్రజలు వచ్చినప్పుడు వారిని అక్కున చేర్చుకొని సమస్యలు పరిష్కరించాలని పేదల భూములను పరిరక్షించాలని కోరారు.